RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:115 MONDAY ,OCTOBER 5,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :115 సోమవారం, అక్టోబర్ 5, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# పోడు -భూ సమస్యలను పరిష్కరిస్తాం

- రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి
- ఆరోగ్యారెంటీలు పూర్తిగా అమలు ఆడబిడ్డలు అందరిని అక్కున చేర్చుకుంటాం
- అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక బిఆర్ఎస్- బిజెపి వారు కుళ్ళు వెళ్ళగకుతున్నారు
- కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని ఏ శక్తి అడ్డుకోలేదు
- గ్రాడియట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 4:** కొత్తగూడెం నియోజకవర్గం లోని లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామంలో లక్షన్నేపల్లి మండల సర్వసభ్య సమావేశ మహాసభ 2000 మందితో జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ప్రతి గ్రామంలో ఉన్న పోడు సమస్యతో పాటు అన్ని రకాల భూ సమస్యలను సత్వరమే పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా2లో



# పట్టభద్రుల పోరు.. ఎర్రసైన్యం దారేటు?

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలపై వామపక్షాల దృష్టి

## కీలకంగా మారిన సీపీఐ, సీపీఎం ఓటు బ్యాంక్.. ప్రధాన పార్టీల్లో మొదలైన టెన్షన్.!

**తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం:** తెలంగాణ రాజకీయం ప్రస్తుతం గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల చుట్టూ తిరుగుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ 'పెద్దల సభ' స్థానాలను కైవసం చేసుకునేందుకు రకరకాల వ్యూహాలకు పదును పెడుతుండగా, అందరి చూపు ఇప్పుడు వామపక్షాల వైపే మళ్లింది. రాష్ట్రంలో బలమైన ఉపాధ్యాయ, నిరుద్యోగ, కార్మిక వర్గాల మద్దతు కలిగిన సీపీఐ, సీపీఎం పార్టీలు ఈ పోరులో ఎలాంటి దారి ఎంచుకోబోతున్నాయనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. మిగతా2లో



## సనత్‌నగర్ ఈఎస్ఐ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో

# స్వచ్ఛతా హీ సేవ 2026

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ మెడికల్ కాలేజీ ఆసుపత్రి సంయుక్తంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని 15 రోజుల పాటు నిర్వహించింది. స్వచ్ఛ పాఠశాల, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయడం, ప్రపంచ పర్యాటక దినోత్సవం, స్వచ్ఛతా సే సమృద్ధి, సఫాయి మిత్ర శివిర్, స్వచ్ఛ భారత్ దివస్ వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రొఫెసర్లు, వైద్యులు, మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం తిరిగి ఇస్తారా? ఆస్తులు కోల్పోతారా?



## డిఫాల్టర్ రైస్ మిల్లర్ల నుంచి 'రెవెన్యూ రికవరీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :** ప్రభుత్వానికి ఇవ్వాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్ బకాయిలను చెల్లించ కుండా కాలయాపన చేస్తున్న రైస్‌మిల్లర్లపై పౌరసరఫరాల శాఖ కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. ధాన్యం బకాయిలను రాబట్టేందుకు రెవెన్యూ రికవరీ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని నిర్ణయించింది. తెలంగాణలో సివిల్ సప్లై కార్పొరేషన్‌కు ధాన్యం బకాయిలు ఉన్న డిఫాల్టర్ రైస్ మిల్లర్లపై ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. కస్టమ్ మిల్లింగ్ రైస్ ధాన్యాన్ని తీసుకుని, బదులుగా ఇవ్వాల్సిన బియ్యాన్ని అప్పగించకుండా నిర్లక్ష్యం వహించిన మిల్లర్లపై రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టం అమలుకు నిర్ణయించింది. ప్రత్యేక డ్రైవ్ ద్వారా ధాన్యం బకాయిల వసూలుకు ప్రణాళిక సిద్ధం చేసింది. రైస్ మిల్లర్లు ధాన్యం తిరిగి ఇవ్వడం లేదా ఆస్తులు కోల్పోవడానికి సిద్ధంగా ఉండాలని మిగతా2లో



## సాగు భూముల్లో అనుమతి లేకుండా నిర్మించిన ఇళ్ల రిజిస్ట్రేషన్లకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్

### నాలా సమస్య పరిష్కారానికి మెమో జారీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:** వ్యవసాయ భూమిని వ్యవసాయేతర ప్రయోజనాలకు వినియోగించుకునేందుకు అనుమతులు తీసుకోకుండానే నిర్మించిన నివాసాల రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కోర్టు కేసులు, న్యాయ వివాదాలు ఉన్నవి మినహా అన్నింటినీ పరిష్కరిస్తామని రెవెన్యూ శాఖ వెల్లడించింది. సాగు భూముల్లో అనుమతి లేకుండా నిర్మించిన ఇళ్ల రిజిస్ట్రేషన్లకు తెలంగాణ సర్కార్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ నాలా సమస్య పరిష్కారానికి మెమో జారీ చేసింది. కోర్టు కేసులు, న్యాయ వివాదాలు ఉన్నవి మినహా అన్నింటినీ పరిష్కరిస్తామని రెవెన్యూ శాఖ మిగతా2లో

# రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు



- కుప్పంకు నీళ్లిస్తూ పాలమూరు రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్రంలో కరవు మండలాలను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్
- రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ హామీ ఏమైందని సూటి ప్రశ్న
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే రాష్ట్రంలో కరవు పరిస్థితులని విమర్శలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపిస్తున్నారంటూ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. కృష్ణా నది జలాలు పొరుగు రాష్ట్రంలోని మిగతా2లో



# వట్టిపోతున్న బోర్లు..

## వాడిపోతున్న పైర్లు! వర్షాభావంతో ఆవేదనలో అన్నదాతలు.!

రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు తీవ్రరూపం దాల్చడంతో రైతాంగం తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతోంది. ఓవైపు వర్షాధార పంటల సాగును గణనీయంగా తగ్గించినప్పటికీ, బోర్ల ఆధారంగా సాగు చేసిన వరి పంటలు కూడా నీళ్లందక ఎండుముఖం పడుతున్నాయి.



# ఇక ఫేక్ వస్తువులను ఈజీగా గుర్తించొచ్చు

**పుప్పొడితో స్పెషల్ సెక్యూరిటీ కోడ్‌ను రూపొందించిన ఓయూ పరిశోధకులు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** నకిలీ వస్తువులు, నోట్లు, సర్టిఫికెట్లను గుర్తించేలా ఓయూలోని వృక్షశాస్త్ర విభాగ పరిశోధకులు ఓ సాంకేతిక తను రూపొందించారు. 4వేల విభిన్న కోడ్‌లతో పనిచేసే ఈ వ్యవస్థను 12 రకాల పూల 2లో

తెలంగాణ పత్రిక



# పోడు -భూ సమస్యలను పరిష్కరిస్తాం

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అటు అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తూ అన్ని వర్గాల ప్రజల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్తు, 500 బోనస్ ఫ్రీ బస్సు, 200 యూనిట్లు ఫ్రీ కరెంటు, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు,కొత్త పెన్షన్లు, విద్య – వైద్యం తదితర అనేక సంక్షేమాలు ప్రజలకు అందిస్తూ ప్రజల కు అండగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అభివృద్ధిని తట్టుకోలేని బిఆర్ఎస్ బిజెపి వారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై కుళ్ళు వెళ్ళ గక్కుతున్నారని ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించి తిరిగి వచ్చే ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధిస్తుందని జోషియం చెప్పారు. త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతి గ్రామంలో మండలంలో జిల్లా కేంద్రాలలో గ్రాడియట్స్ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పార్టీ తరపున చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మంత్రి పొంగులేటి ఉమ్మడి జిల్లాల క్యాంపు ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ ఆళ్ళమురళి, ఊకంటి గోపాలరావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కంచర్ల చంద్రశేఖర రావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జే వి ఎస్ చౌదరి, ఏనుగులు అర్జున్ రావు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితా కుమారి, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, డిసిసి అధికార ప్రతినిధి వై. శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు ఎం. పెద్దబాబు, లో శెట్టి నాగార్జున, రాజేంద్రప్రసాద్ మంగయ్య దొర, జిల్లా ఉపాధ్యక్షులు మంద హనుమంతు, మండల అధ్యక్షులు దేవరగట్ల ప్రసాద్,భువన సుందర్ రెడ్డి, నర్రా అజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు కవడగాని పరమేష్ యాదవ్, పీతాంబరం,సత్యనారాయణ రెడ్డి,పూణెం శ్రీనివాస్, రెడ్డెం సతీష్ కుమార్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య, రామకోటి, బొల్లం రామయ్య, పారపర్తి భద్రయ్య, ప్రసాద్, వజ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల పటం నాయకులు జిల్లా నాయకులు కార్పొరేటర్లు సర్పంచులు ఉపసర్పంచులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇక ఫేక్? వస్తువులను ఈజీగా గుర్తించొచ్చు.!

నకిలీ వస్తువులు, పరికరాలు, సర్టిఫికెట్ల వ్యాప్తికి చెక్ పెట్టేలా ఉస్మానియా యూనివర్సిటీలోని ప్రొఫెసర్లు, పరిశోధకులు ఓ సరికొత్త సాంకేతికతను కనిపెటారు. పువ్వుల నుంచి సేకరించిన పుప్పొడి రేణువులతో క్వాంటం డాట్స్‌ను అనుసంధానించడం ద్వారా అసలైన వస్తువులు, పత్రాలకు ప్రత్యేకమైన కోడ్‌లను కేటాయించనున్నారు. దీని ద్వారా నకిలీలను సులభంగా గుర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పరిశోధనను వృక్షశాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎ.విజయభాస్కర్‌రెడ్డి, రసాయన శాస్త్ర విభాగం బి.విజయకుమార్‌తో పాటు విద్యార్థిని డి.నిర్మల పూరి చేశారు. 12 రకాల పూల సేకరణ కరెన్సీ, ధ్రువ పత్రాలు, రూ.లక్షలు ఖరీదైన ఆభరణాలు, వాచీల వంటి విలువైన వస్తువులకు ఈ ప్రక్రియ పటిష్టమైన భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేస్తుందని ప్రొఫెసర్ ఎ.విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. పరిశోధకులు కొన్ని రకాల పూలను ఎండబెట్టి వాటి నుంచి పుప్పొడి రేణువులను సేకరించి వాటి ఆకారాల ఆధారంగా నిర్దిష్ట నమూనాల అమరికలను చేశారు. ఇందుకు గానూ 12 రకాల పుష్పాలను తీసుకున్నారు. రక్త చందనం, గడ్డిచేమంతి (అడవి చామంతి), బూరుగు (పట్టు పత్తి), గరిక, తుమ్మ సహా పన్నెండు రకాల పుష్పాలను ఉపయోగించారు.

**పుప్పొడిని కాంతి కిరణాలుగా మార్చి**

పరిశోధనకు కావాల్సిన పూలను రీసెర్చ్? టీం ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణం నుంచే సేకరించింది. ఆ పుష్పాల రేణువులను ఎండబెట్టి, క్వాంటం డాట్స్‌తో అనుసంధానం చేయగా, ఆ పదార్థం బంగారు గోధుమ రంగులోకి మారుతుంది. అనంతరం సాంకేతికతను ఉపయోగించి వాటిని కాంతి కిరణాలుగా మార్చడం వల్ల 4 వేల విభిన్న కోడ్‌లు వచ్చాయి. వాటిని పరిశోధకులు కొన్ని రకాల వస్తువులు, సర్టిఫికెట్లు, పరికరాలపై ప్రయోగించి చూడగా, అవి ఓ సెక్యూరిటీ కోడ్‌గా పనిచేస్తున్నాయి.

**వాటి ఉపయోగాలివే**

విలువైన వస్తువులు ముఖ్యంగా రూ.లక్షల ఖరీదైన ఆభరణాలు లేదా సర్టిఫికెట్ల లాంటి వాటిలో సెక్యూరిటీ కోడ్‌ను అమర్చితే చాలు. మోసపూరిత లేదా నకిలీదని సందేహం వస్తే, నిర్ధారించుకోవడానికి వాటిలోని మైక్రో సిలిండర్‌ను చెక్? చేస్తే తెలిసిపోతుంది. అందులో ఉండే కోడ్?ను ఓ ప్రత్యేక ఆప్టికల్ స్కానర్ లేదా మైక్రోస్కోప్ సాయంతో స్కాన్ చేయాలి. అది ల్యాబ్‌లో రికార్డు చేసిన 4వేల కోడ్‌ల డేటాబేస్‌తో మ్యాచ్ అయితే అది అసలైన వస్తువు. లేదంటే నకిలీదని నిమిషాల్లోనే తేలిపోతుంది. "పూలల్లోని పుప్పొడిలో ఉన్న అపారమైన సామర్థ్యాన్ని ఇదివరకే మేం గుర్తించాం. ఆ పుప్పొడిని ఎండబెట్టి, ఓ రసాయన ప్రక్రియ ద్వారా దాన్ని కాంతిని వెదజల్లే కిరణాలుగా మార్చాం. ఇవి క్వాంటం డాట్స్‌తో కలిసి ఓ సెక్యూరిటీ సిస్టమ్?ను రూపొందించాయి. పేటెంట్ మంజూరైన తర్వాత దీన్ని ప్రభుత్వానికి నివేదించాలని భావిస్తున్నాం. ఈ సాంకేతికత సైన్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది" – ఎ.విజయభాస్కర్?రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్ర విభాగం ప్రొఫెసర్ వృక్షశాస్త్రం, నానోటెక్నాలజీ, ఆప్టికల్ సైన్స్ రంగాలను మిళితం చేస్తూ రూపొందించిన ఈ వినూత్న ఆవిష్కరణ, దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ నకిలీ ఉత్పత్తుల నియంత్రణలో విప్లవాత్మక మార్పులను తీసుకురానుందని పరిశోధకులు భావిస్తున్నారు.

# ధాన్యం తిరిగి ఇస్తారా? ఆస్తులు కోల్పోతారా?

తెలంగాణలో సివిల్ సప్లై కార్పొరేషన్‌కు ధాన్యం బకాయిలు ఉన్న డిఫాల్టర్ రైస్ మిల్లర్లపై ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. కస్టమ్ మిల్లింగ్ రైస్ ధాన్యాన్ని తీసుకుని, బదులుగా ఇవ్వాల్సిన బియ్యాన్ని అప్పగించకుండా నిర్లక్ష్యం వహించిన మిల్లర్లపై రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టం అమలుకు నిర్ణయించింది. ప్రత్యేక డ్రైవ్ ద్వారా ధాన్యం బకాయిల వసూలుకు ప్రణాళిక సిద్ధం చేసింది. రైస్ మిల్లర్లు ధాన్యం తిరిగి ఇవ్వడం లేదా ఆస్తులు కోల్పోవడానికి సిద్ధంగా ఉండాలని పౌర సరఫరాల శాఖ హెచ్చరించింది.ప్రభుత్వ నష్టాన్ని పూడ్చే ప్రక్రియపై అధికారులకు శిక్షణ ప్రభుత్వానికి ఇవ్వాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్ బకాయిలను చెల్లించకుండా కాలయాపన చేస్తున్న రైస్ మిల్లర్లపై పౌర సరఫరాల శాఖ కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. ధాన్యం బకాయిలను రాబట్టేందుకు రెవెన్యూ రికవరీ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బకాయిలు ఉన్న మిల్లర్ల ఆస్తులను గుర్తించడం, జప్తు చేయడం, అవసరమైతే వేలం వేసి ప్రభుత్వ నష్టాన్ని పూడ్చే ప్రక్రియపై అధికారులకు ప్రత్యేకంగా శిక్షణను సైతం ఇవ్వనుంది. ఈ నెల 5 నుంచి హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎమ్‌సీహెచ్ఆర్‌డీ)లో అధికారులకు ప్రత్యేక శిక్షణ ప్రారంభం కానుంది. తనిఖీల సమయంలో సేకరించే ఆధారాలు భవిష్యత్‌లో న్యాయపరమైన ప్రక్రియలోనూ ఉపయోగపడేలా రికార్డులను పక్కాగా నిర్వహించడంపై దృష్టి పెట్టామని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్ తెలిపారు.

**రెవెన్యూ రికవరీ చట్టం కింద చర్యలు**

తనిఖీల్లో రైస్ మిల్లుల వద్ద ఉండాల్సిన ధాన్యం, బియ్యం నిల్వల్లో లోటు కనిపిస్తే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని పౌర సరఫరాల శాఖ స్పష్టం చేసింది. వివరణకు 7 రోజుల గడువు ఇస్తామని, ఆలోగా సరైన వివరణ ఇవ్వకపోయినా, బకాయిలు చెల్లించక పోయినా తదుపరి దశలో రెవెన్యూ రికవరీ చట్టం కింద చర్యలు చేపడతామని తెలిపింది. చరాస్తులతో పాటు బ్యాంకు ఖాతాలపైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

**మిల్లర్ల భూములు, ఇళ్లు వంటి స్థిరాస్తులు**

ఈ ప్రక్రియతో వచ్చిన మొత్తంతో ప్రభుత్వానికి జరిగిన నష్టం పూర్తిగా భర్తీ కాకపోతే తదుపరి దశలో మిల్లర్ల భూములు, ఇళ్లు వంటి స్థిరాస్తులనూ జప్తు చేసి బహిరంగ వేలం ద్వారా బకాయిలను రాబడతామని పేర్కొన్నారు. రైస్ మిల్లుల తనిఖీలకు చేపట్టే ప్రత్యేక డ్రైవ్‌లో చేపట్టాల్సిన ప్రక్రియపై డిప్యూటీ తహసీల్దార్లు, అసిస్టెంట్ సివిల్ సప్లైస్ అధికారులకు ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

# రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపిస్తున్నారంటూ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. కృష్ణా నది జలాలు పొరుగు రాష్ట్రంలోని కుప్పంకు వెళుతున్నాయని, కానీ మన మహబూబ్‌నగర్ రైతులకు మాత్రం చుక్క నీరు అందడం లేదని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడేళ్లలో ఏ ఒక్క నీటిపారుదల ప్రాజెక్టుపై శ్రద్ధ పెట్టకపోవడం వల్లే రాష్ట్రం నేడు కరవుతో అల్లాడుతోందని విమర్శించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, ప్రభావిత మండలాలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎల్ నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా కరవు మండలాలను ప్రకటించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తోందన్నారు. "నార్లాపూర్ రిజర్వాయర్‌పై కొంతైనా ఖర్చు చేసి ఉంటే, ఈరోజు దాన్ని నింపుకొని కల్వకుర్తి ఆయకట్టుకైనా నీరందించే అవకాశం ఉండేది. దానివల్ల భూగర్భ జలాలు కూడా పెరిగేవి" అని కవిత అభిప్రాయపడ్డారు. కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ.. పాలమూరు-రంగారెడ్డి వంటి ఎత్తిపోతల పథకాలను నింపకుండా మన నీటిని ఏపీకి తరలిస్తున్నారని ఆరోపించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కేవలం 6-7 గంటల కోతలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. విద్యుత్ కోతల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికే కాకుండా హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన పట్టణాల్లోనూ తాగునీటి ఎద్దడి మొదలైందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కరవుతో నష్టపోతున్న రైతులకు, ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందని, 60 నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌చార్జ్‌లు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని కవిత భరోసా ఇచ్చారు.

# సాగు భూముల్లో అనుమతి లేకుండా నిర్మించిన ఇళ్ల రిజిస్ట్రేషన్లకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్

వ్యవసాయ భూమిని వ్యవసాయేతర ప్రయోజనాలకు వినియోగించుకునేందుకు అనుమతులు తీసుకోకుండానే నిర్మించిన నివాసాల రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కోర్టు కేసులు, న్యాయ వివాదాలు ఉన్నవి మినహా అన్నింటినీ పరిష్కరిస్తామని రెవెన్యూ శాఖ వెల్లడించింది. సాగు భూముల్లో అనుమతి లేకుండా నిర్మించిన ఇళ్ల రిజిస్ట్రేషన్లకు తెలంగాణ సర్కార్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ నాలా సమస్య పరిష్కారానికి మెమో జారీ చేసింది. కోర్టు కేసులు, న్యాయ వివాదాలు ఉన్నవి మినహా అన్నింటినీ పరిష్కరిస్తామని రెవెన్యూ శాఖ వెల్లడించింది. ఇక నుంచి అలాంటి ఆస్తులపై రుణాలు, క్రయ విక్రయాలకు అవకాశం లభిస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో పట్టణ ప్రాంతాల్లోని పేదలకు ఊరట లభించనుంది.

**నాలా సమస్య పరిష్కారానికి మెమో జారీ**

వ్యవసాయ భూమిని వ్యవసాయేతర ప్రయోజనాలకు వినియోగించుకునేందుకు అనుమతులు తీసుకోకుండానే నిర్మించిన నివాసాల రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇన్నేళ్లుగా ఈ తరహా భూములకు రిజిస్ట్రేషన్లు జరగకుండా నిషేధిత జాబితాలో కొనసాగిస్తూ వస్తున్నారు. 22ఏ సమస్యలను పరిష్కరిస్తామంటూ ఇటీవల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ శాఖ నాలా సమస్య పరిష్కారానికి మెమో జారీ చేసింది. కోర్టు కేసులు, న్యాయ వివాదాలు ఉన్నవి మినహా నాలా అనుమతుల కోసం వచ్చే దరఖాస్తుల్లో అర్హత ఉన్న వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ వెల్లడించారు. రాష్ట్రంలో నాలా అనుమతులు లేని ఆస్తులు వేల సంఖ్యలో ఉన్నాయని, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అలాంటి నివాసాల రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి వెల్లడించారు. నాలా అనుమతులు తీసుకోని కారణంగా ఏళ్లుగా సొంత ప్లాట్లను విక్రయించుకోలేక, రుణాలు పొందలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అలాంటి వారికి నాలా అనుమతులు లభిస్తే రిజిస్ట్రేషన్లకు వీలు కలుగుతుందన్నారు. ఇక నుంచి ఇలాంటి ఆస్తులపై రుణాలు పొందడానికి, క్రయవిక్రయాలకు అవకాశం లభిస్తుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

**రెవెన్యూ రికార్డుల్లో మాత్రం సాగుభూముల కిందే**

పట్టణ ప్రాంతాల్లో సాగుభూములు ఆవాస ప్రాంతాలుగా మారుతున్నప్పటికీ రికార్డుల్లో మాత్రం అవి సాగు భూములుగానే కొనసాగుతున్నాయి. వాస్తవంగా సాగు భూముల్లో నివాసాలు చేపట్టాలంటే తప్పనిసరిగా నాలా చట్టం కింద ఫీజు చెల్లించి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ జీహెచ్?ఎంసీ పరిధిలో దశాబ్దాలుగా అనుమతి లేకుండా సిద్ధం చేసిన వేల సంఖ్యలో లే అవుట్లు, వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్నవారు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# పట్టభద్రుల పోరు.. ఎర్రసైన్యం దారేటు?

తెలంగాణ రాజకీయం ప్రస్తుతం గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల చుట్టూ తిరుగుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ 'పెద్దల సభ' స్థానాలను కైవసం చేసుకునేందుకు రకరకాల వ్యూహాలకు పదును పెడుతుండగా, అందరి చూపు ఇప్పుడు వామపక్షాల వైపే మళ్లింది. రాష్ట్రంలో బలమైన ఉపాధ్యాయ, నిరుద్యోగ, కార్మిక వర్గాల మద్దతు కలిగిన సీపీఐ, సీపీఎం పార్టీలు ఈ పోరులో ఎలాంటి దారి ఎంచుకోబోతున్నాయనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో అవగాహన కుదుర్చుకుని ముందుకు సాగిన వామపక్షాలు, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల నాటికి అదే బంధాన్ని కొనసాగిస్తాయా లేక సొంతంగా బరిలోకి దిగుతాయా అనేది ప్రధాన ప్రశ్నగా మారింది. పట్టభద్రుల స్థానాల్లో వామపక్షాలకు, ఉపాధ్యాయ సంఘాలకు సాంప్రదాయకంగా ఉండే బలమైన ఓటుబ్యాంకు ఇతర ప్రధాన పార్టీల గెలుపోటములను శాసించే స్థాయిలో ఉంటుంది. దాంతో ఎర్రజెండా ఏ వైపు మొగ్గు చూపినా ఫలితాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. కాంగ్రెస్, వామపక్షాల మధ్య గత కొంతకాలంగా సత్సంబంధాలు కొనసాగుతున్నప్పటికీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల విషయానికి వస్తే కాంగ్రెస్ తన సొంత అభ్యర్థులను నిలబెట్టే యోచనలో ఉంది. దీంతో సీట్ల సర్దుబాటుపై సస్పెన్స్ నెలకొంది. సీపీఐ, సీపీఎం కలిసి ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపుతాయా లేక కాంగ్రెస్ మద్దతును కోరతాయా అనే దానిపై ఎడతెగని చర్చలు సాగుతున్నాయి. మరోవైపు, నిరుద్యోగ సమస్యలు, ఉద్యోగుల డిమాండ్లు, విద్యా రంగంలోని సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న వామపక్షాలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకున్న క్షేత్రస్థాయి బలాన్ని చాటుకోవాలని భావిస్తున్నాయి. ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. మొత్తానికి ఈ పెద్దల పోరులో ఎర్రజెండా తన మార్క్‌ను ఎలా చూపుతుంది, కాంగ్రెస్‌తో పొత్తుతో ముందడుగు వేస్తుందా లేక ఒంటరిగానే సత్తా చాటుతుందా అనేది రానున్న రోజుల్లో తేలనుంది.

# వట్టిపోతున్న బోర్లూ.. వాడిపోతున్న పైర్లు!

భూగర్భ జలాలు దారుణంగా పడిపోవడంతో బోర్లన్నీ వట్టిపోతున్నాయి. కళ్లముందే ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి బావుల్లో పూడిక తీయిస్తూ, కొత్త బోర్లు వేయిస్తున్నా బొట్టు నీరు కూడా పడకపోవడంతో అన్నదాతలు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. వచ్చే వారం, పది రోజుల్లో వర్షాలు కురవకపోతే వేసిన పంటలపై ఆశలు వదులుకోవాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో సాధారణంగా 1.32 కోట్ల ఎకరాల విస్తీర్ణంలో సాగు నమోదు కావాల్సి ఉండగా, ఈ ఏడాది 1.21 కోట్ల ఎకరాల్లో, అంటే సుమారు 92 శాతం మేరకే సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ గణాంకాలు నివేదిస్తున్నాయి. ప్రధానంగా 66 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు నమోదు కావాల్సి ఉండగా, ఈసారి 52.81 లక్షల ఎకరాల్లో మాత్రమే నాట్లు పడ్డాయి. అధికంగా నీటి ఆధారమైన వరి సాగు సుమారు 20 శాతం వరకు తగ్గింది. ఇక పత్తి అంచనా సాగు 47 లక్షల ఎకరాలకు గాను 48 లక్షల ఎకరాల్లో సాగు నమోదైంది. 6.49 లక్షల ఎకరాల విస్తీర్ణంలో అపరాలు సాగవుతుండగా అది 7.86 లక్షల ఎకరాలకు చేరింది. చాలా ప్రాంతాల్లో నాట్లు వేసిన రైతులు మాత్రం పంటను కాపాడుకోవడానికి ఎన్నో పాట్లు పడుతున్నారు. రాష్ట్రంలో ఈ సీజన్‌కు సంబంధించి ఇప్పటిదాకా 49 రోజుల పాటు వర్షం కురిసింది. 598.9 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి గాను కేవలం 478.2 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. మొత్తం మీద 20 శాతం లోటు వర్షపాతం ఏర్పడగా, 15 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మిగిలిన 18 జిల్లాల్లో లోటు వర్షపాతమే కొనసాగుతోంది. ముఖ్యంగా జనగామ, వరంగల్, హనుమకొండ, భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల, సూర్యాపేట, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో దాదాపు 40 శాతం లోటు వర్షపాతం కొనసాగుతుండటం గమనార్హం. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని రైతాంగం కోరుతోంది.

# 60 వేల మంది విద్యార్థులకు అల్పాహారం

**-మునగాలలో రూ.9.60 కోట్లతో కమ్యూనిటీ కిచెన్**
**-అక్టోబర్ 6న శంకుస్థాపన చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

సూర్యాపేట, అక్టోబర్ 4, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్ :

సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న సుమారు 60 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించేందుకు మునగాల మండలంలో రూ.9.60 కోట్లతో అత్యాధునిక కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు అక్టోబర్ 6న మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. మునగాల--మాధారం మధ్య జాతీయ రహదారి సమీపంలో ఎంపిక చేసిన స్థలంలో కేంద్రీకృత వంటశాలను నిర్మించనున్నారు. ఒకే కేంద్రంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులకు అవసరమైన ఆహారాన్ని తయారు చేసి, ప్యాకింగ్ చేసి, ప్రత్యేక వాహనాల ద్వారా ఆయా విద్యాసంస్థలకు తరలించేలా ప్రాజెక్టును రూపొందిస్తున్నారు. దేశంలోనే అత్యాధునిక సదుపాయాలతో ఈ కమ్యూనిటీ కిచెన్‌ను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.



**సింగరేణి విరాళంతో నిర్మాణం**

కమ్యూనిటీ కిచెన్ నిర్మాణానికి సింగరేణి సంస్థ రూ.9.60 కోట్ల విరాళాన్ని అందించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి చేసిన విజ్ఞప్తుల మేరకు సింగరేణి ఈ నిధులను సమకూర్చినట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులకు నేరుగా ప్రయోజనం చేకూర్చే ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సంస్థకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి కృతజ్ఞతలు తెలిపారు.

**1,029 విద్యాసంస్థలకు ఆహార సరఫరా**

హరేకృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో కమ్యూనిటీ కిచెన్ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. జిల్లాలోని 1,029 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం అల్పాహారం తయారు చేసి సరఫరా చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. అవసరాన్ని బట్టి ఎంపిక చేసిన కొన్ని జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజనం అందించే అంశాన్ని కూడా ప్రణాళికలో చేర్చారు.

**నాణ్యత, పరిశుభ్రతకు పెద్దపీట**

కమ్యూనిటీ కిచెన్‌లో ఆహార తయారీ నుంచి ప్యాకింగ్, రవాణా, పంపిణీ వరకు సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఆహార నాణ్యత, పోషక విలువలు, పరిశుభ్రత, సురక్షిత నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. విద్యార్థులకు పాఠశాల వేళల్లో నాణ్యమైన, పోషకాహారాన్ని అందించడం ద్వారా వారి ఆరోగ్యం, సంక్షేమానికి ఈ కార్యక్రమం దోహదపడనుంది.

**పనులపై మంత్రి పర్యవేక్షణ**

కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం, నిర్వహణ, ఆహార తయారీ, విద్యాసంస్థలకు సరఫరా తదితర అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించనున్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, సంబంధిత అధికారులు, అమలు భాగస్వాములతో సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్టు పురోగతిని సమీక్షించనున్నట్లు మంత్రి తెలిపారు. కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం పూర్తయిన అనంతరం సూర్యాపేట జిల్లాలోని వేలాది మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందుబాటులోకి రానుంది.

## సూర్యాపేటలో పోలీసు ఉద్యోగాలకు 45 రోజుల ఉచిత శిక్షణ పరీక్షకు హాజరైన 1220 మంది యువత

తెలంగాణ పత్రిక,సూర్యాపేట, అక్టోబర్ 04

ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం సూర్యాపేట జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న 45 రోజుల ఉచిత శిక్షణకు అభ్యర్థుల ఎంపిక పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఐఏఎస్ గారి ప్రత్యేక చొరవతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.సూర్యాపేట పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల, కోదాడలోని కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల, హుజూర్ నగర్ లోని గ్రీన్ వుడ్ పాఠశాల, తిరుమలగిరి జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఏకకాలంలో పరీక్ష నిర్వహించారు.



ఎస్వీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ

సూర్యాపేట పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ గారు సందర్శించి పరీక్ష సరళిని పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ ఆధ్వర్యంలో అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకే ఈ పరీక్ష నిర్వహిస్తున్నాం. ముందస్తు రిజిస్ట్రేషన్ ద్వారా 1600 మందికి పైగా అభ్యర్థులు పేర్లు నమోదు చేసుకోగా, ఈ రోజు 1220 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు" అని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సమయాన్ని వృథా చేయకుండా ఇలాంటి శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొని పోలీసు ఉద్యోగాలతో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే దిశగా కృషి చేయాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఎస్పీ వెంట అదనపు కలెక్టర్ ట్రైనీ ఐఏఎస్ అనుషా, సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు, డిప్యూటీ ఎమ్మార్వో, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఉప్పల వెంకటేష్ అన్న ద్వారా ఆర్థిక సహాయం

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మున్సిపాలిటీ, తిలక్ నగర్ (3వ వార్డు)కు చెందిన వారణాసి రామకృష్ణ గారు అకాల మరణం చెందడం జరిగింది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ అన్న గారు మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ మాజీ అధ్యక్షులు బావండ్ల మధు గారు, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు గారు,3వ వార్డు కౌన్సిలర్ రాము నాయక్ గారు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నూనె శ్రీనివాస్ యాదవ్ గారు, రామకృష్ణ గారు తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్ల నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ సహాయం



కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన క్యాత్రమోని బాలమణి ఇంటి స్లాబ్‌కు అవసరమైన సిమెంట్, సీకులు రాష్ట్ర నాయకులు, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, స్థానిక మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ గారు అందించడం జరిగింది. ఈ సందర్భంగా క్యాత్రమోని బాలమణి కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్న గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ ఎంపీపీ సి.ఎల్. శ్రీనివాస్ యాదవ్ , సర్పంచ్ వానరాసి రాములమ్మ M/O వెంకటేష్ , ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి, విజయ్ కుమార్, మాజీ జడ్పీ కో-ఆప్షన్ ముజ్బార్ రెహమాన్ , మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య, వార్డు సభ్యులు వట్టేల శేఖర్, లక్కుమాల చెన్నకేశవులు, దుబ్బ గణేష్, నాయకులు నందికొండ వెంకటయ్య, బాలస్వామి, అంజయ్య, క్యాత్రమోని తిరుపతయ్య, సి. హెచ్. గోపాల్, వట్టేల జగన్, చెనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై భారీ బహిరంగ సభ

**-హలో విద్యార్థి ఛలో హైదరాబాద్ పోస్టర్ల విడుదల**

ముధోల్:04అక్టోబర్(తెలంగాణ పత్రిక)

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల06 తేదీన హలో విద్యార్థి ఛలో హైదరాబాద్ ఉస్మానియ యూనివర్సిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏంఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా కో ఇంచార్జి గాడికర్ మహేశ్వర్ అన్నారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద హలో విద్యార్థి ఛలో హైదరాబాద్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విద్యార్థుల సమస్యలపై పోరాటానికి భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారన్నారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ప్రతి విద్యార్థి ఏక తాటిపై సమస్యలను ప్రశ్నించుదామన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, వసతి గదులు, ఫుడ్ , పుస్తకాల కొరత, తదితర సమస్యల పైన జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్లు విడుదల చేసిన వారిలో కొత్తూరు శంకర్, సాయిరాం, గంగాధర్, పోశెట్టి, కిష్టయ్య, రవి తదితరులు పాల్గొన్నారు



## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు హెల్ప్‌డెస్క్‌ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**-కార్యాలయానికి రాలేని వారికి వాట్సాప్ ద్వారా దరఖాస్తు సౌకర్యం**




తెలంగాణపత్రిక,సూర్యాపేట, అక్టోబర్ 4

నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా పట్టభద్రులకు సహాయంగా స్థానిక విద్యానగర్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే పట్టభద్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు అవసరమైన పత్రాలతో కార్యాలయానికి వచ్చి ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన పత్రాలు, నమోదు విధానం తదితర అంశాలపై హెల్ప్‌డెస్క్ వద్ద సిబ్బంది సహకారం అందిస్తారని పేర్కొన్నారు. అలాగే కార్యాలయానికి వ్యక్తిగతంగా వచ్చేందుకు అవకాశం లేని పట్టభద్రుల కోసం వాట్సాప్ ద్వారా పత్రాలు పంపించి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకునే సౌకర్యం కూడా కల్పించినట్లు తెలిపారు. ఇందుకోసం 7842348168 నంబర్‌కు అవసరమైన డాక్యుమెంట్లను వాట్సాప్ ద్వారా పంపించవచ్చని నిర్వాహకులు వెల్లడించారు. నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలోని అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఇతర అర్హులైన పట్టభద్రులకు కూడా ఈ సమాచారాన్ని తెలియజేయాలని కోరారు. ఓటరు నమోదు విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత

**-మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామంలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం**



కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామానికి చెందిన పల్లేటి జంగమ్మ గారు అనారోగ్యంతో మృతి చెందారు. నాగిళ్ల మాజీ ఎంపీటీసీ సురమల్ల సత్తయ్య గారి ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి గారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లేటి జంగయ్య వార్డ్ మెంబర్ లక్ష్మీ శ్రీశైలం పల్లేటి చంద్రయ్య చాట్ల యాదగిరి చాట్ల రాములు చాట్ల జంగయ్య పల్లె రమేష్ పులికంటి ముత్యాలు మాజీ వార్డ్ మెంబర్ పులికంటి మహేష్ చాట్ల దశరథ చాట్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## లిఈరోజు కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

, కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల సీనియర్ నాయకులు జుట్టు తిరుపతి ముదిరాజ్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారు రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించడం జరిగింది...



తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక:



లి కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం మర్రిగుంత తాండ కొత్త తాండలి గ్రామానికి చెందిన ఇస్లావత్ దేవా నాయక్ నిన్న రాత్రి మృతి చెందడం జరిగింది. ఉప్పల వెంకటేష్ ముఖ్య అనుచరుడు ఇస్లావత్ విజేష్ నాయక్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి శ్రీ ఉప్పల వెంకటేష్ గారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ వారి కుటుంబానికి 3000(మూడు వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్,ఇస్లావత్ విజేష్ నాయక్, ఇస్లావత్ దేవుజా నాయక్,కిషన్ నాయక్, తారసింగ్, సక్రు నాయక్,సునీల్ గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై పంటలను ఆరబెడితే చర్యలు

-ముధోల్ సీఐ రవీందర్ నాయక్



ముధోల్: 04అక్టోబర్(తెలంగాణ పత్రిక)

రైతులు రహదారిపై సోయాపంటలను ఆరబడితే చర్యలు తప్పవని ముధోల్ సీఐ రవీందర్ నాయక్ సూచించారు. ఆదివారం బాసర మండలంలోని బిద్రెల్లి గ్రామంలో రోడ్లపై పంటలను ఆరబెట్టడం వల్ల కలిగే ప్రమాదాలు గురించి రైతులకు, గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రధాన రహదారుల పై పంటలను ఆరబోయడం తో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. రాత్రుల్లో వాహనదారులకు ఇబ్బందు లు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. రహదారులపై పంటలు ఆరబెట్టడం వల్ల వాహనాలు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడి కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రహదారులను పంటలు ఆరబెట్టేందుకు ఉపయోగించవద్దని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కావున రైతులు రోడ్ల పైన పంటలను అరబెట్టకూడదని కోరారు.

## కరీంనగర్ జిల్లా రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా అల్లం రామకృష్ణ




తెలంగాణ పత్రిక కరీంనగర్ అక్టోబర్ 4

హైదరాబాద్ లోని అల్వాల్ పల్లవి మోడల్ స్కూల్ లో ఇటీవల జరిగిన తెలంగాణ రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా అల్లం రామకృష్ణ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో రోప్ స్కిప్పింగ్ క్రీడను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్ మైనాల, ప్రధాన కార్యదర్శి మామిడి శ్రీధర్, కోశాధికారి దాడి శ్రీనివాస్ తో పాటు పలు జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## కరాటే మాస్టర్ చింతల జగదీష్ మృతి.. కుటుంబాన్ని పరామర్శించిన గోలి శ్రీనివాస్ రెడ్డి గారు

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక



అమనగల్ మున్సిపాలిటీకి చెందిన కరాటే మాస్టర్ చింతల జగదీష్ గారు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు జగదీష్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యం కల్పించారు. జగదీష్ గారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇ కార్యక్రమం లో దీ=హా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిక

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:
( తెలంగాణ పత్రిక) అక్టోబర్ 4



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి గ్రామం బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గూడెపు స్వామి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు కోటగిరి జితేందర్, మోత్కూరీ చంద్రమౌళి, గాజుల శ్రీనివాస్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న తీరుకు ఆకర్షితులై బి ఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షలు గజ్జి రాజకుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యారా రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య సిలిండర్ ధర పెంపును వెంటనే తగ్గించాలి

-సామాన్య, మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం మోపడం సరికాదు

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 4




దమ్మపేట: వాణిజ్య సిలిండర్ ధరను రూ. 69 పెంచడం సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని అదనపు భారాన్ని మోపడమేనని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. పెంచిన వాణిజ్య సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో దమ్మపేటలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ రానున్న పండుగల సీజన్‌లో వాణిజ్య సిలిండర్ ధర పెంపు ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజల కుటుంబ బడ్జెట్‌ను తలకిందులు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆదాయాలు పెరగకపోయినా కేంద్ర ప్రభుత్వం వివిధ రూపాల్లో ధరలు, పన్నులు పెంచుతూ ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపడం సరికాదన్నారు. వాణిజ్య సిలిండర్ ధర పెరిగితే ఆ భారం చివరకు వినియోగదారులపైనే పడుతుందని, హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, టీ దుకాణాల్లో ధరలు పెరిగే అవకాశం ఉందన్నారు. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలకు రోజువారీ ఆహార ఖర్చులు మరింత భారంగా మారతాయని తెలిపారు. ప్రజలపై అదనపు భారం పడకుండా పెంచిన వాణిజ్య సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలని పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, కౌలూరి రామకృష్ణ, పతాంజలి వెంకటేశ్వరరావు, రవి, శ్రీరామ్ మూర్తి, దుర్గయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డా: బి.ఆర్. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలి

-ప్రభుద్ధ భారత్ ఇంటర్నేషనల్ డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో 'అంబేద్కర్ నామస్మరణ'లో నాయకుల డిమాండ్

జగిత్యాల, అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక):



భారత రాజ్యాంగ నిర్మాత, విశ్వరత్న డా: బి.ఆర్. అంబేద్కర్ పై రాజ్యాంగం పై అనుచిత వ్యాఖ్యలు దుష్ప్రచారం చేసిన ఆవుల ప్రసాద్ (హమారా ప్రసాద్) ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని దళిత ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుద్ధ భారత్ ఇంటర్నేషనల్ మరియు డిక్కీ సంస్థల ఉమ్మడి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం క్రమం తప్పకుండ నిర్వహించే "అంబేద్కర్ నామస్మరణ" అవగాహన కార్యక్రమానికి ఆల్ ఇండియాఅంబేద్కర్ యువజన సంగం గొల్లపెల్లి మండల శాఖ అధ్యక్షుడు భోజనపు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియ అంబేద్కర్ యువజన సంఘం గొల్లపెల్లి మండల శాఖ అధ్యక్షుడు భోజనపు శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్య విషయాలను వెల్లడించారు: సకల జనుల నేత డా: బి.ఆర్. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితమైన నాయకుడు కారని ఈ దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాలకు మరియు సకల జీవరాశులకు హక్కులు కల్పించిన మహనీయుడని కొనియాడారు. రాజ్యాంగ గొప్పతనం దేశంలో ప్రధాని ముఖ్యమంత్రులు మంత్రుల నుంచి సామాన్య పౌరుల వరకు ప్రజాస్వామ్యబద్ధంగా ఫలాలు పొందుతున్నారంటే అది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లేనని స్పష్టం చేశారు. హమారా ప్రసాద్‌పై ఆగ్రహం: చరిత్ర తెలియకుండ రాజ్యాంగంపై అపోహలు సృష్టిస్తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ సమాజానికి, దళిత జాతికి మచ్చ అని మండిపడ్డారు. అతడిపై ఇప్పటికే పలు పోలీస్ స్టేషన్లలో పిటిషన్లు ఎఫ్.ఐ.ఆర్ లు నమోదయ్యాయని అతడిని వెంటనే జైలుకు పంపాలని కోరారు. ఇంటింటా అంబేద్కర్ చిత్రపటం: ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో దేవుళ్ల చిత్ర పటాలతో పాటు తమకు స్వేచ్ఛ సమానత్వం అందించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని గౌరవంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చిత్తారి ప్రభాకర్ మాల మహానాడు గొల్లపెల్లి మండల శాఖ అధ్యక్షుడు పొన్నగంటి రాజరత్నం రమేష్ రాపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండబెట్ల రవి నల్ల భూమయ్య నల్ల కిరణ్ ప్రేమ్ కుమార్ గుండచందు అంబేత్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకే ప్రథమ ప్రాధాన్యత

-అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం
-బుగ్గారం నూతన ఎస్సైగా ఎస్. శ్రీకాంత్ బాధ్యతల స్వీకరణ

జగిత్యాల, అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక):




జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం పోలీస్ స్టేషన్ నూతన సబ్-ఇన్స్పెక్టర్ గా ఎస్. శ్రీకాంత్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన సతీష్ నిర్మల్ జిల్లాకు బదిలీ కావడంతో గతంలో డీఎస్బీ, జగిత్యాల ఎస్బీలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన శ్రీకాంత్ ను నిర్మల్ జిల్లాకు బదిలీ చేయగా ఆ ఉత్తర్వులను రద్దు చేసి జగిత్యాల జిల్లా బుగ్గారం ఎస్సైగా నియమించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్య ఉన్నా బాధితులు నేరుగా తనను కలవవచ్చని భరోసా ఇచ్చారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతానని రౌడీయిజం అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతానని ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని గంజాయి డ్రగ్స్ వంటి మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. మహిళల సమస్యల పట్ల ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని మహిళలపై వేధింపులను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఆటో డ్రైవర్లకు నెలకు రూ.1000 పెన్షన్ హామీని వెంటనే అమలు చేయాలి

-సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ

జగిత్యాల, అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక):




T. Jeevan Reddy
Ex. Minister
BRS State Gen. Secretary
H.No. 7-6-258, Ashok Nagar,
JAGTIAL-505 327
Dist. Jagtial (T.G.)
Cell: 94400 71330

రాష్ట్రంలోని ఆటో రిక్షా డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన నెలకు రూ. 1000 పెన్షన్ హామీని వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆదివారం ముఖ్యమంత్రికి ఆయన లేఖ రాశారు. లేఖలో జీవన్ రెడ్డి ప్రస్తవిస్తూ రాష్ట్రంలో సుమారు 20 లక్షలకు పైగా నిరుద్యోగ యువత ఆటో రిక్షా డ్రైవర్లుగా ఉపాధి పొందుతున్నారని కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల ప్రణాళికలో ఆటో డ్రైవర్లకు ప్రతి నెలా రూ. 1000 పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడిచినా ఇప్పటి వరకు రాష్ట్రంలో ఏ ఒక్క ఆటో డ్రైవర్ కు కూడా పెన్షన్ పథకం అమలు చేయలేదని ఇది సరికాదని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం బకాయి పెన్షన్ తో కలిపి రూ. 3000 చెల్లించి ఇకపై ప్రతి నెలా క్రమం తప్పకుండా రూ. 1000 పెన్షన్ అమలు చేసి ఆటో కార్మికులను ఆదుకోవాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. లేఖ ప్రతులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పంపినట్లు జీవన్ రెడ్డి తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు (ఆవోపా) సన్మానం



**జగిత్యాల, అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక):**
జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా) అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర జిల్లా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు (2026) అందుకున్న ఆర్యవైశ్య ఉపాధ్యాయులను ధర్మపురి అవోపా ప్రతినిధులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూరగాయల చంద్రశేఖర్ గంప విద్యాదేవి దొంతుల శ్రీధర్ నాగమల్ల శ్రీత మరియు ధర్మపురి ఆవోపా ప్రతినిధులు జక్కు రవీందర్ శ్రీరంగ శ్రీనివాస్ జొన్నల వీరేశం అక్కనపెల్లి శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ఆవోపా ప్రతి నిధులు పెద్ది ఆనందం రాజేశుని ఈశ్వరయ్య పాత శ్రీనివాస్ ఎలాగందుల సుధాకర్ నూనె కుమార్ రాజేశుని జీవన్ దొంతుల నాగభూషణం భాశెట్టి హనూజ్ భాశెట్టి హరీష్ రాజేశుని శ్రవణ్ కుమార్ వుటూరి మహేష్ దొంతుల వనజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశుని శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి ప్రోత్సహించడం ఆవోపా లక్ష్యాల్లో ఒకటని తెలిపారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలియజేసి వారి సేవలు మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలవాలని శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆవోపా కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది.

# పేదింటి మేఘనకు MBBS సీటు

**వైద్య విద్య పూర్తయ్యే వరకు ఆర్థిక సహాయం అందిస్తా**
**-వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చైర్మన్ తిరుపతి రెడ్డి**



**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :**
పేద కుటుంబానికి చెందిన ధర్మారపు మేఘన ప్రతిభతో నాగర్‌కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన మేఘనకు ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ఘనంగా సన్మానం చేశారు. మేఘన తండ్రి ధర్మారపు వెంకన్న కారు డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. తల్లి కూలీ పనులు చేస్తూ కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. ఇద్దరు ఆడపిల్లలున్న ఈ కుటుంబం ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ మేఘన చదువుపై దృష్టి సారించి కష్టపడి ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఆమె పట్టుదల, ప్రతిభను గ్రామస్థులు అభినందించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. మేఘన ఎంబీబీఎస్ కోర్సు పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. చదువుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. పేద కుటుంబానికి చెందిన ప్రతిభావంతురాలైన విద్యార్థిని వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మేఘన వైద్య విద్యకు అండగా నిలిచిన తిరుపతి రెడ్డికి ఆమె కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్, మండల నాయకులు నరేందర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగిరెడ్డి, ఉపసర్పంచ్ జినుగ రవీందర్‌రెడ్డి, మండల నాయకులు చిట్టిమల్ల మహేష్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు బీరెల్లి మహేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు గజ్జి యాకయ్య, ధర్మారపు అలివేల సుధాకర్, ధర్మారపు యాకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మారపు నాగయ్య, ధర్మారపు వీర వెంకులు, యువ నాయకులు ధర్మారపు శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి, 5వ వార్డు ఇన్‌చార్జి గూడెల్లి శేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కంచనపల్లిలో గ్రామ అభివృద్ధి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**-అధ్యక్షుడిగా జక్క సుధాకర్‌రెడ్డి.. గ్రామాభివృద్ధికి రూ.8.53 లక్షల విరాళాల ప్రకటన**



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం । అక్టోబర్ 4:**
వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కంచనపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు, యువకుల ఆధ్వర్యంలో నూతన గ్రామ అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాభివృద్ధిని మరింత వేగవంతం చేయడంతో పాటు ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలనే లక్ష్యంతో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడిగా జక్క సుధాకర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి, కొమిరెల్లి బాలకృష్ణారెడ్డిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పెద్దిటి మధుసూదన్‌రెడ్డి, పల్లపు నాగరాజు, ఎంపాల జాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జక్క జంగారెడ్డి, సహాయ కార్యదర్శిగా వడ్లకొండ నర్సింహ, కోశాధికారిగా గంగారం రమేష్ ఎన్నికయ్యారు.

**-గ్రామాభివృద్ధికి భారీగా విరాళాల ప్రకటన**
కమిటీ అధ్యక్షుడు జక్క సుధాకర్‌రెడ్డి రూ.5 లక్షల భారీ విరాళాన్ని స్వచ్ఛందంగా ప్రకటించారు. అలాగే కొమిరెల్లి బాలకృష్ణారెడ్డి రూ.1,00,116, గంగారం రమేష్ రూ.1,00,116, జక్క జంగారెడ్డి రూ.51,116, పల్లపు నాగరాజు రూ.51,116, పెద్దిటి మధుసూదన్‌రెడ్డి రూ.51,117 చొప్పున విరాళాలను ప్రకటించారు. మొత్తం రూ.8,53,581 గ్రామాభివృద్ధి కోసం ప్రకటించడం విశేషం. గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి, ప్రజల సహకారంతో వాటిని చేపట్టేందుకు నూతన కమిటీ కృషి చేస్తుందని సభ్యులు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం యువత, ప్రజలు కలిసి ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జక్క శంకర్‌రెడ్డి, దేగల పాండరి, మోర వెంకట్‌రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, జక్క నర్సింహారెడ్డి, మహేందర్‌రెడ్డి,

# గాంధీ జయంతి రోజు ఎల్లారెడ్డిలో మద్యం అమ్మకాల జోరు

**-సంబంధిత శాఖ అధికారులకు పండగ రోజు**
**-అంబేద్కర్ ఆర్మీ స్టేట్ చీఫ్ టి ఎన్ రమేష్**

**కామారెడ్డి, అక్టోబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంతోపాటు, చుట్టుపక్కల గ్రామాలలో, బెల్ట్ షాపుల్లో గాంధీ జయంతిని పురస్కరించుకొని, ఘనంగా మద్యం అమ్మకాలు జరిగాయి. ఎల్లారెడ్డి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా, బెల్టు షాపులు నిర్వహించే కొందరూ, అధికారులకు కల్పవృక్షాలుగా మారారు. మా ఊరు ఠానా పైరవీల టీకాన అంటూ ఎల్లారెడ్డి మండలంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ప్రజల అమాయకత్వం ఆసరాగా చేసుకుని, అక్రమార్కులు అక్రమ దందాలు చేస్తూ, రెండు చేతుల సంపాదిస్తుంటే, వారి కారణంగా, సంబంధిత శాఖ అధికారులకు, మూడు పువ్వులు ఆరు కాయలు, నిత్య కళ్యాణం పచ్చ తోరణం వలె అధికారుల ఆదాయ మార్గాలు మారాయి. అక్రమార్జనే ధ్యేయంగా, ఎంతటి వారినైనా లెక్కచేయకుండా, కొందరు అధికారులు ప్రవర్తిస్తున్న తీరు యావత్తు మండల ప్రజల్ని విస్మయానికి గురి చేస్తున్నది. వీరి బాగోతాన్ని చూసి, యువత సైతం కొడితే ఈ శాఖలోనే ఉద్యోగం కొట్టాలి, పిండితే పితికినంత పాలు అన్న చందంగా తయారైంది ఆ శాఖ అధికారుల తీరు. తులసి వనంలో గంజాయి మొక్క వలె ఒక అధికారి కారణంగా యావత్తు ఆ శాఖను ప్రజలు అపార్థం చేసుకునే దుస్థితి ఏర్పడినది అని ఎల్లారెడ్డి మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అన్నదమ్ముల పంచాయతీ మొదలు, భార్యాభర్తల పంచాయతీ వరకు, గట్టు పంచాయతీ, గట్టుపంచాయతీ, ప్రతి దాంట్లో తల దురుస్తూ, ఆ మండల స్థాయి అధికారి, ఆడింది ఆటగా పాడింది పాటగా కొనసాగుతోంది. ఏ అవసరం ఉన్న మండల ప్రజలు ఆ కార్యాలయానికి వెళ్లాలి కానీ కాసులు లేనిదే కార్యాలయ అధికారి కలం కలపరని అపవాదు మూటగట్టుకున్నాడు.

## డెంగ్యూ వ్యాధి బాధితురాలికి సకాలంలో ఏ పాజిటివ్ ప్లేట్ లెట్స్ అందజేత

**-తెల్ల రక్త కణాలు ఇవ్వడం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు ఏర్పడవు**
**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు**



**కామారెడ్డి, అక్టోబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలను డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న సక్కు (38) పేషెంట్ కు ఏ పాజిటివ్ తెల్ల రక్త కణాలు అవసరం కావడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన సిద్ధంబర్ మానవత దృక్పథంతో స్పందించి సకాలంలో తెల్ల రక్త కణాలను అందజేయడం జరిగింది అని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రస్తుతం చాలా వైద్యశాలలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్నారని వారి శరీరంలో తెల్ల రక్త కణాల సంఖ్య తగ్గిపోవడంతో వారికి కావలసిన రక్తకణాలు దొరకక ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది అని ఆపదలో ఉన్న వారికి కావాల్సిన రక్త క ణాలు దానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని తెలియజేశారు.తెల్ల రక్త కణాలు సకాలంలో అందజేయకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందని,వందమంది రక్త దాతలలో కేవలం 10 శాతం మందికే తెల్ల రక్త కణాలు ఇవ్వగలిగే అవకాశం ఉంటుందని సుమారుగా ఒక గంట సమయం రక్తదానానికి కేటాయించవలసి ఉంటుందని అన్నారు.రక్త కణాలు ఇవ్వడం వలన ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని మళ్లీ నెల రోజులలోనే శరీరంలో తయారు కావడం జరుగుతుందని అన్నారు. రక్తదాత సిద్ధంబర్ ను అభినందించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెబిఎస్ రక్త నిధి కేంద్రం నిర్వాహకులు జీవన్, టెక్నీషియన్లు పాల్గొన్నారు.



## బిబిపేట సింగల్ విండో చైర్మన్ గా రమేష్ నియామకం

**కామారెడ్డి, అక్టోబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలోని సహకార సంఘం చైర్మన్ గా బేబీ పేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకు లు సుతారి రమేష్ నియామకమయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రమేష్ కు అందజేశా రు. ఈ ప్రాంత రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతులకు వెన్నంటి అండగా ఉండాలని షబ్బీర్ అలీ రమేష్ కు సూచించారు.

## బీరుపూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంను సందర్శించిన శ్రీ శ్రీ శ్రీ శఠకోప రామానుజ జియర్ స్వామి



**బీర్పూర్ అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక):**
జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని ఆదివారం రోజున తమిళనాడుకు చెందిన శ్రీ వెళ్లిపుత్తూరు స్వామి మానవాళ మాముని సన్నిధి 23 వ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శఠకోప రామానుజ జియర్ స్వామి బీరుపూర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంను సందర్శించారు. దేవాలయం అర్చకులు పీఠాధిపతికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని మంగళ శాసనములు చేశారు. పీఠాధిపతికి స్వామి వారి మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కార్యనిర్వహణ అధికారి డి. కిరణ్ దేవాలయ రేనావేషన్ కమిటీ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్ దేవాలయ ధర్మకర్తలు ఉప సర్పంచ్ ఎనగంటి జితేందర్ దేవస్థానం అర్చకులు పెద్ద సంతోష్ చిన్న సంతోష్ మధు సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ వద్దని నిలదీసిన మహిళా వార్డు సభ్యులపై సర్పంచ్ అనుచరుల భౌతిక దాడి!

**కామారెడ్డి, అక్టోబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్‌పేట గ్రామంలో ప్రజాస్వామ్యాన్ని మహిళా ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాసేలా సర్పంచ్ మరియు ఆయన అనుచరులు అరాచకానికి పాల్పడ్డారు. గ్రామంలో ఎలాంటి బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడానికి వీల్లేదని, ఊరి యువత భవిష్యత్తును నాశనం చేసే ఈ మద్యం దందాను పూర్తిగా వ్యతిరేకిస్తామని గ్రామస్తులు మహిళా వార్డు సభ్యులు స్పష్టం చేశారు. అయినప్పటికీ, ప్రజాస్వామ్యబద్ధంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశమై, ఊరిలో బెల్ట్ షాప్ పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ప్రశ్నించిన మహిళా వార్డు సభ్యులపై సర్పంచ్ అనుచరులు విచక్షణారహితంగా భౌతిక దాడికి పాల్పడ్డారు. ఊరి అభివృద్ధి కోసం గెలిపించిన ప్రజల గొంతుకను నొకేలా, మహిళా ప్రజాప్రతినిధులని కూడా చూడకుండా సర్పంచ్ మూకలు దౌర్జన్యానికి దిగడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ కార్యాలయాల సాక్షిగా మహిళలపై జరుగుతున్న ఈ దాడులను, అసాంఘిక కార్యకలాపాలను సామాజిక కార్యకర్తలు ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. బెల్ట్ షాప్ ఏర్పాటును ప్రశ్నించిన మహిళా వార్డు సభ్యులపై దాడికి పాల్పడిన సర్పంచ్ అనుచరులపై మరియు దీనికి కారణమైన వారిపై వెంటనే కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ , ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేస్తున్నరు.

# చలో శంషాబాద్ ఓ బి సి సింహ గర్జన సభ

**-ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కా సి రెడ్డి నారాయణ రెడ్డి**



**కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక:**
తలకొండపల్లి చౌరస్తాలో మండల కేంద్రానికి చెందిన ఓ బి సి నాయకులు కార్యకర్తలు శంషాబాద్ గొల్లపల్లిలో ఓబీసీ సింహ గర్జన సభకు కల్వకుర్తి ఎమ్మెల్యే కా సి రెడ్డి నారాయణరెడ్డి గారు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు తలకొండపల్లి చౌరస్తా జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో మార్మోగింది అక్కడి నుంచి బస్సులలో కారులలో వందలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు మీటింగ్ కు తలకొండపల్లి మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు

## పబ్బు బాలయ్య కుటుంబానికి గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం..

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక



వెల్దండా మండలం:-చేర్కూర్ గ్రామానికి చెందిన పబ్బు బాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి చేర్కూర్ గ్రామానికి వెళ్లి బాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం గారు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మండల BRS పార్టీ అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి,చేర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్,మాజీ సర్పంచ్ రామచంద్రయ్య,మాజీ ఎంపీటీసీలు భీమయ్య గౌడ్,జ్యోతి నిరంజన్,చందు నాయక్,మాజీ దీ=వా పార్టీ అధ్యక్షులు జోగాయ్య,మాజీ సర్పంచ్లు అంజి నాయక్,శంకర్ నాయక్,డీలర్ మైసయ్య,ఉపసర్పంచ్ కొండల్,మాజీ ఉప సర్పంచ్లు నరసింహ ముదిరాజ్,నర్సింహా,వార్డు సభ్యులు పురుగుల లాలయ్య, పురుగుల రమేష్, కేశమోని జంగయ్య,ఆనంద్,పోలె అశోక్, గౌర్రె జంగయ్య,సత్యం, మీసాల రాజు, రామరాజు, పల్లె సందీప్,గాండ్ల జంగయ్య,గుదే వెంకటయ్య, జంగిలి యాదగిరి, వాజ సెల్ అధ్యక్షులు నాగయ్య,సతీష్,సుభాష్,కృష్ణ,గణేష్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల ద్వారా గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుంది..

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 4:

జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలం చల్లగరిగె గ్రామంలో నిర్వహించనున్న సీసీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో క్రీడా స్ఫూర్తితో పాటు క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందుతుందని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. క్రీడా పోటీల ద్వారా గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని, ఇలాంటి టోర్నమెంట్లను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీపడి విజయవంతంగా రాణించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు, నిర్వాహకులు, యువత మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 4



సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతు ందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజా వాణి నిర్వహించబడుతుందని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బిసిలను ప్రకటించాలి

-నీల నాగరాజు బిసి సంఘం జిల్లా అధ్యక్షులు

కామారెడ్డి ,అక్టోబర్ 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా కేంద్రంలో జరిగిన బిసి సంక్షేమ శాఖల నాయకుల సమావేశంలో నీల నాగరాజు మాట్లాడుతూ త్వరలో జరగబోయే హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్ నగర్ , నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ రెండు స్థానాలు అగ్రవర్ణాలకు ఇవ్వడం అన్యాయమని,42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బిసి డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ,బిసి కులగణన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే చిత్తశుద్ధితో ఎమ్మెల్సీ స్థానాలకు కూడా అగ్రవర్ణాలకు కాకుండా బిసి లకు పెద్ద పీట వేసి తన నిబద్ధతను చాటుకోవాలని అన్నారు. ప్రస్తుత తరుణంలో ఏ ఎన్నికలు జరిగిన గెలుపు గుర్రాలు బిసి లేనని మొన్నటికి మొన్న జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అయినా స్థానిక సంస్థల ఎన్నికల్లో అయినా రుజువు అయ్యిందని కావున కాంగ్రెస్ పార్టీ బిసి లకు ఇచ్చిన హామీ ప్రకారం ఏ ఎన్నికలు జరిగిన బిసి లకు పెద్ద పీట వేసి తన నిజాయితీ నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం నాయకులు ప్రవీణ్,శంకర్, మానస్,రాజేందర్, ప్రశాంత్,శ్రీనివాస్,శ్రీకాంత్, రమేష్,నవీన్,నితిన్, మధు,అవినాష్,అనిల్, ప్రభు,శివ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామానికి బీఆర్ఎస్వీ

నంగునూరు, అక్టోబరు 4 (తెలంగాణ పత్రిక):



గ్రామ గ్రామాన నూతన బీఆర్ఎస్వీ కమిటీల ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభించినట్లు బీఆర్ఎస్వీ మండల కోఆర్డినేటర్ తప్పెట పరశు రాములు తెలిపారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదేశాల మేరకు నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్వీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తప్పెట పరశురాములు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుంచి పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గురుకుల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఉద్యోగ నియామకాల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. మెగా డీఎస్సీ, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామ స్థాయి నుంచి ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్వి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి గ్రామానికి వెళ్లి విద్యార్థులను చైతన్యపరిచి నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. "విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిద్దాం.. విద్యార్థుల హక్కుల కోసం పోరాడుదాం.. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్వీ కమిటీ ఏర్పాటు చేద్దాం.. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన వేదికగా నిలుద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు. "ప్రతి గ్రామంలో కమిటీ -- ప్రతి విద్యార్థి సమస్యకు పరిష్కారం" అనే నినాదంతో కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి రమేశ్, మండల ఉపాధ్యక్షులు అప్పాల శేఖర్ యాదవ్, ఏలేటి అనిల్ రెడ్డి, మన్నె బాబు, రంగు చింటూ గౌడ్, ఇమ్రాన్, దుంబాల సాయి గౌడ్, సాయి రెడ్డి, భాను, సాగర్, సోయల్, చిన్నా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం భవన నిర్మాణానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం

కామారెడ్డి, అక్టోబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంసదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. పైడి ఎల్లారెడ్డి భవన నిర్మాణం కోసం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించారు. సామాజిక అభ్యున్నతికి, యువత ఐక్యతకు, అంబేద్కర్ ఆశయాల సాధనకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు నీలం చిన్న రాజులు,రవీందర్ రావు, భూంరావ్ విఠల్,గంగారెడ్డి, గ్రామ సర్పంచ్ నరసింహులు, ఉపసర్పంచ్ గంగాధర్, వార్డు సభ్యుడు పరమేశ్వర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శ్యామ్, సంఘం సలహాదారులు పోషయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**సమాజ అభివృద్ధే లక్ష్యంగాప్రజా సేవే మార్గంగ**

ప్రజల అవసరాలకు అండగా నిలుస్తూ సామాజిక సేవలో ముందుకు సాగుతున్న డా. పైడి ఎల్లారెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## బ్యాడ్మింటన్ షటిల్ లో రాష్ట్రస్థాయి బంగారు పతకాలు సాధించిన జేయన్‌యస్ హన్మకొండ క్రీడాకారులకు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఘన సన్మానం



పాలకుర్తి/తొర్రూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య

హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీ వేదికగా జరిగిన ఎన్‌జీఓస్ మరియు వరంగల్ లో జరిగిన బ్యాడ్మింటన్ ఓపెన్ మెన్స్ డబుల్స్ విభాగం పోటీల్లో వరంగల్ జిల్లా, కాజీపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ కొండోజు వేణు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచారు. హోరాహోరీగా సాగిన ఈ పోటీల్లో తన ప్రతిభతో ప్రత్యర్థులను చిత్తు చేసి స్వర్ణ పతకాన్ని ముద్దాడారు. అలాగే Npdcl రాష్ట్ర స్థాయి షటిల్ వరంగల్ లో జరిగిన పోటీల్లో హరీశ్ యాదవ్ సబ్ ఇంజనీర్, క్రిష్ణకాంత్ ఏఈ లు రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి?? గెల్చుకున్న సందర్భంగా ఇరువురిని ఘనంగా సన్మానించారు, ఈ విజయంతో కొండోజు వేణు వచ్చే నెలలో గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరగబోయే ప్రతిష్టాత్మక "ఆల్ ఇండియా పోలీస్ నేషనల్స్" టోర్నమెంట్‌కు తెలంగాణ పోలీస్ జట్టు తరఫున ఎంపికయ్యారు. వరుసగా మూడోసారి జాతీయ స్థాయికి... ఒక క్రీడాకారుడిగా వరుసగా మూడోసారి (Hat-trick) ఆల్ ఇండియా పోలీస్ నేషనల్స్‌కు ఎంపికవ్వడం కొండోజు వేణు క్రీడా ప్రయాణంలో ఒక అరుదైన మైలురాయి. పోలీస్ శాఖలో కఠినమైన బాధ్యతలు నిర్వర్తిస్తూనే, క్రీడల పట్ల ఉన్న అంకితభావంతో మన జేయన్‌యస్‌లో ప్రాక్టీస్ చేస్తున్న ఆయన సాధించిన ఈ విజయం తోటి సిబ్బందికి, అలాగే కాజీపేట, వరంగల్ పోలీస్ కమీషనరేట్‌కు ఎంతో గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా కొండోజు వేణు మాట్లాడుతూ --- "వరుసగా మూడోసారి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా ఆనందంగా ఉంది. ఈ ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచిన పోలీస్ ఉన్నతాధికారులకు, సహోద్యోగులకు, మరియు నన్ను ప్రోత్సహించి ఈ రోజు అందరి సమక్షంలో సన్మానం చేసిన టిబిఏ హన్మకొండ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారికి, జేయన్‌యస్ షటిల్ క్రీడాకారులకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అని తెలిపారు. ఈ సందర్భంగా బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అహ్మదాబాద్‌లో జరగబోయే జాతీయ స్థాయి



పోటీల్లో కూడా తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రతిభ చాటి, బంగారు పతకంతో తిరిగి రావాలని బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎదీూా అధ్యక్షులు జీచీ×ూ హన్మకొండ గారు కోరారు మరియు షటిల్ జేయన్‌యస్ క్రీడా మిత్రులు కలసి ఇరువురులను శాలువాలతో ఘనంగా సన్మానించారు మెడల్స్ వారి మెడలో వేసారు. వేణు , హరీశ్ యాదవ్, క్రిష్ణకాంత్ లు జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించి రావాలని వారికి ముందస్తు శుభాకాంక్షలు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో గడ్డం కేశవమూర్తి, కూరపాటి రమేశ్,కొత్తగట్టు శివ , శ్రీకాంత్, విక్రమ్ రెడ్డి,తమ్మడపల్లి రాజు, పీసు రాజారెడ్డి, కొలుగూరి ప్రభాకరరావు,శశి, కె మదూకర్,కె సత్యనారాయణ, పి శ్రనివాస్, వేణు, మహేందర్ రెడ్డి, సంతోష్, రాజు, డాక్టర్ శ్రీధర్, రమణారెడ్డి చంటి , రఘు, తదితరులు పాల్గొన్నారు.

## లక్షల డబ్బులు వేల గొంతులు కార్యక్రమంలో భాగంగా గుర్తురు గ్రామానికి డ్రప్పులు బహుకరణ

-తాటికాయల సురేందర్ పద్మ హెడ్మాస్టర్ దాతలు
-క్రీస్తు శేషులు తాటికాయల లక్ష్మి , కొమురయ్య జ్ఞాపకార్థం

పాలకుర్తి/తొర్రూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి వున్నం సారయ్య

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తురు గ్రామానికి చెందిన తాటికాయల లక్ష్మి కొమురయ్య జ్ఞాపకార్థం గుర్తురు గ్రామానికి పది డబ్బులు తాటికాయల సురేందర్ పద్మ వారి అమ్మానాన్నల జ్ఞాపకం డబ్బులు ప్రధానం చేయడం జరిగింది. గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి ఉద్యోగస్తులు వారి యొక్క నివాసం ఉన్నటువంటి గ్రామానికి డ్రప్పులు ప్రధానం చేయడం



జరుగుతుంది అందులో భాగంగా తాటికాయల సురేందర్ పద్మ నా పుట్టిన ఊరుకు నా యొక్క కులముకు డప్పులు స్పాన్సర్ చేయాలని ఆలోచన చేసి మంచి మనసుతో పది డప్పులను పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంఈఓ మంకాల బుచ్చయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు తాటికాయల సురేందర్ పద్మ వారు పుట్టిన ఊరుకు పది డబ్బులు ఇవ్వడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్తూరి పూర్ణచందర్ మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షులు. అందే శేఖర్, ఏర్పుల మహేందర్, చింత భాస్కర్, బొర్ర శంకర్, వెల్తురు యాకయ్య, ఈదునూరి ఎల్లయ్య,, వెల్తురు కార్తీక్, ఏర్పుల చంద్రయ్య, ఈదునూరి మధు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పందుల విజయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు బచ్చలి వెంకన్న రాయిశెట్టి ఉపేందర్ బందు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఓటును కాపాడేందుకు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఎల్లారెడ్డిలో నేడు భారీ ర్యాలీ!

-డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్

కామారెడ్డి ,అక్టోబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ,కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఈ ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమం సోమవారం జరగనుంది.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించిన అనంతరం భారీ ర్యాలీ ప్రారంభమై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు కొనసాగనుంది. ఈ ర్యాలీ ద్వారా కాంగ్రెస్ శ్రేణులు ప్రధానంగా ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణ, ఓటర్ల జాబితాలో పూర్తి పారదర్శకత, ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసం, ఎన్నికల సంఘం స్వతంత్రత, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల బలోపేతం వంటి అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లను న్నారు. ర్యాలీ ముగిసిన అనంతరం భారత రాజ్యాంగ ంలోని ఆర్టికల్ 326ను




బహిరంగంగా చదివి, సార్వ త్రిక వయోజన ఓటుహక్కు ప్రాధాన్యతపై ప్రజల్లో అవ గాహన కల్పించనున్నారు. ప్రతి అర్హుడి ఓటు -- ప్రజాస్వామ్యానికి బలంఅనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లను న్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్లు, సెల్స్, డిపార్ట్‌మెంట్ల ప్రతినిధులతో పాటు అయ్యా డి ఐ ఏకూటమి భాగస్వామ్య పార్టీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం నలుమూలల నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు.

**దిష్టిబొమ్మ దహనంతో నిరసన ముగింపు**

సర్క్యులర్‌లో సూచించిన కార్యక్రమాల ప్రకారం ర్యాలీ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, ఆర్టికల్ 326ను బహిరంగంగా చదవనున్నారు. అనంతరం శ్రీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దహనంతో నిరసన కార్యక్రమాన్ని ముగించనున్నారు.

**ఓటును కాపాడుదాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం!**

ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, ఓటు హక్కు పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ, ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఉమ్మడి జిల్లా జూనియర్ ఖో ఖో జట్ల ఎంపికకు విశేష స్పందన

- హాజరైన 250 మంది క్రీడాకారులు.
-పోటీలను ప్రారంభించిన డివైస్ ఓ శ్రీనివాస్ గౌడ్.

తెలంగాణ పత్రిక కరీంనగర్ అక్టోబర్ 4

జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి (పెద్దపల్లి జిల్లా మినహా) జూనియర్ ఖోఖో జట్ల ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాలోని హుజురాబాద్, జమ్మికుంట, కోరుట్ల, మెట్పల్లి, జగిత్యాల, సిరిసిల్ల, చొప్పదండి, గంగాధర, గన్నేరువరం, తిమ్మాపూర్, కరీంనగర్, మానకొండూర్, చిగురు మామిడి, తదితర ప్రాంతాల నుంచి 150 మంది బాలురు, 100 మంది బాలికలు హాజరయ్యారు. ఈ పోటీలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ రెఫరీస్ బోర్డు కన్వీనర్ వంగపల్లి సూర్యప్రకాష్, జిల్లా ఖో ఖో సంఘ ఉపాధ్యక్షులు కుమారస్వామి, డాక్టర్ ఏ రవీందర్ లు క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు



తూ క్రీడలతో శారీరక అభివృద్ధి మానసికో లాసం కలుగుతుందన్నారు. విద్యతో పాటు విద్యార్థు లకు క్రీడలు తప్పనిసరి అన్నారు. క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీల్లో జిల్లా జట్లు విశేష ప్రతిభ చాటి విజేతలుగా నిలిచేందుకు కృషి చేయాలన్నారు. అనం తరం నిర్వాహకులు బాలబాలికలకు వేరువేరుగా ఖో ఖో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ చాటిన క్రీడాకారులను ఈనెల 6 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న శిక్షణ శిబిరాలకు ఎంపిక చేశారు. శిక్షణ శిబిరంలో తుది జట్లను ఎంపిక చేయనున్నారు. ఎంపికైన జట్లు ఈనెల 15, 16, 17 తేదీలలో హైదరాబాద్ జిల్లా సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నాయి. ఈ పోటీల నిర్వహణను జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వై మహేందర్ రావు లు పర్యవేక్షిం చారు. పోటీల నిర్వహణలో జిల్లా సంఘ సభ్యులు ఎస్.కె మొయినోద్దీన్, డాక్టర్ వాసం నవీన్ కుమార్, కట్ట సంతోష్, దప్పు రమేష్, ఎం రాజబాబు, కే అశోక్, వి శివకుమార్, యోగేష్, పి సంతోష్, బి అనిల్, ఎస్ మహేష్, రేణుక, సంతోష, కే రవి, మహిపాల్, కె ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసమే మా పోరాటం.. కోడె రమేష్

-సాగునీటి విడుదల పై హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు
-మండల బిజెపి అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 4

ఎగువ మానేరు నీటిని విడుదల చేసి ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి శనివారం రోజున ఉదయం నిర్వహించిన ధర్నాకు ప్రభుత్వం అధికారులు స్పందించి దాదాపు 700 ఎకరాల వరిసాగుకు నీటిని సాయంత్రం లోపు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన చేసిన పోరాటానికి



స్పందన లభించడంతో బీజేపీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు కోడి రమేష్ మాట్లాడుతూ రైతు ప్రయోజనాల కోసం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని రమేష్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్



డాక్టర్ సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ ఉపాధ్యక్షులు ఏలేందర్ నాయకులు ఎల్లం అనిల్ సర్వోత్తమ్ నాగరాజు గౌడ్ దేవేందర్ యాదవ్ రాజు శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ చారి దేవరాజు శ్రీనివాస్ నవీన్ నాయకులు పాల్గొన్నారు

## దాహార్తి తీర్చే అధికారులకుపండగ పూట ఫస్ట్ లేనా

కామారెడ్డి ,అక్టోబర్ 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందిస్తూ గ్రామీణుల దాహార్తిని తీరుస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది వారంతా ఎండనక,వాననక పైప్‌లైన్ లీకేజీలను సరిచేస్తూ..ఊరంతా తాగునీరు అందించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. కానీ, ప్రజల దాహం తీర్చే ఆ చేతులకు గత ఏడు నెలలుగా జీతలు రాక కడుపుకోతే మిగులుతోంది.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో పని చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది వేతనాలు అందక తీవ్ర ఆవేదన చెందుతున్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 300 మందికి పైగా పంపు



ఆపరేటర్లు, సూపర్‌వైజర్లు, జాయింటర్లు, లైన్‌మెన్లు మిషన్ భగీరథ నీటి సరఫరా వ్యవస్థలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారు.గ్రామాలకు నీటి పంపిణీ నిలిచిపోకుండా నిరంతరం శ్రమిస్తున్న వీరికి ఇచ్చేది అరకొర జీతాలే.ఆ నామమాత్రపు వేతనాలు కూడా గత ఏడు నెలలుగా అందకపోవడంతో వారి జీవితాలు అంధకారంలోకి నెట్టబడ్డాయి. అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అటు వేతనాలు రావుఇటు నోరెత్తనివ్వరు**

ఒకవైపు నెలల తరబడి జీతాలు రాక కుటుంబాలు గడవడం గగనంగా మారితే, మరోవైపు తమ బాధను బయటకు చెప్పుకుందామన్నా అధికారుల నుంచి వేధింపులు ఎక్కడ మొదలవుతాయో అన్న ఆందోళన సిబ్బ అయ్యో మయానికి గురవుతున్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటుతున్న అవంతి

తెలంగాణ పత్రిక కరీంనగర్ అక్టోబర్ 4



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో ఈనెల 2 నుంచి జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు జిల్లా కేంద్రంలోని కార్ఖానా గడ్డ పాఠశాల చెందిన 8వ తరగతి విద్యార్థిని సూచి అవంతి ఎంపికైంది. జిల్లా జట్టు నుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న అవంతి విశేష ప్రతిభ చాటు ఉందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎస్ స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా అవంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సత్యనారాయణ చారి, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## ఖాజాపూర్ గ్రామానికి వైకుంఠ రథం అందజేత

-పడకంటి లలిత సంగమేశ్వర్.




మెదక్ జిల్లా చిన్న శంకరంపేట. అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక)

చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు పడకంటి లచ్చయ్య, లింగమ్మ రెండవ కుమారుడైన పడకంటి సంగమేశ్వర్ వ్యాపార నిమిత్తం రామాయంపేటలో స్థిరపడ్డారు. రామయంపేటలో. సాందిపనివేద గురుకులం.పాఠశాలనుకొన్ని సంవత్సరాల క్రితం స్థాపించి వైదిక ధర్మాన్ని అధ్యాపకులచే విద్యార్థులకు బోధిస్తున్నారు.గోశాల నిర్మించారు.పుట్టిన ఊరికి ఏదో చేయాలని తపనతో ఇదివరకు ఖాజాపూర్ గ్రామంలో తన తల్లిదండ్రులు కీర్తిశేషులు లింగమ్మ లచ్చయ్య పేరు మీద గ్రామంలో శుద్ధి యంత్రం నిర్మించి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందిస్తున్నారు. సర్పంచ్ బాలస్వామి కోరిక మేరకు వైకుంఠ రథం గ్రామానికి అందజేశారు. గ్రామానికి ఎటువంటి సహాయ సహకారమైన అందిస్తానని సంగమేశ్వర్ తెలిపారు. గ్రామానికి వైకుంఠ రథం అందజేసినందుకు గ్రామస్తులు,పాలక వర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నే బాలస్వామి, పాలకవర్గ సభ్యులు కుంట నరేష్, దేవేందర్. తిగుళ్ల బాలయ్య,సబిత, రామకళ,శేక్ రెడ్డి. హేమలత. మంజుల గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యపై స్పందించిన రాములు గౌడ్

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 4.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో రైతుల సమస్యలపై నాయకుడు పులిపలుపుల రాములు గౌడ్ వెంటనే స్పందించారు. గ్రామసభలో మోటార్ల సమస్య గురించి తెలుసుకున్న ఆయన వెల్వర్తి చెరువు కట్ట వద్దకు వెళ్లి నీరు అందక ఇబ్బందులు పడుతున్న రైతుల పరిస్థితిని పరిశీలించారు. రైతులు నష్టపోకుండా మోటార్లను వెంటనే మరమ్మతులు చేయించాలని మెకానిక్‌ను పిలిపించి, అవసరమైన ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. రైతుల కష్టకాలంలో అండగా నిలిచిన రాములు గౌడ్‌కు మొగిలిపాక గ్రామ ప్రజలు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మామిడి సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య గౌడ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గుండేటి లక్ష్మి 9వ వర్ధంతి ఘనంగా నివాళులర్పించిన ప్రముఖులు

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 04



ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాతృమూర్తి స్వర్గీయ గుండేటి లక్ష్మి 9వ వర్ధంతి సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, బంధుమిత్రులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వర్గీయ గుండేటి లక్ష్మి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని, ఆత్మీయతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నునేటి సంపత్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు తాత రవి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ, శ్రీనివాస్, ఐలయ్య గౌడ్, పలువురు పాత్రికేయ మిత్రులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని స్వర్గీయ గుండేటి లక్ష్మి కి ఘన నివాళులు అర్పించారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వినతి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 4.

రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సెక్రటేరియట్‌లో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బునాదిగాని కాలువ పనులను వేగవంతం చేయాలని, ప్యాకేజీ-16లో భాగంగా చేపడుతున్న బస్వాపూర్ హై లెవల్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భూసేకరణ సమస్యలను పరిష్కరించి పెండింగ్ పనులను పూర్తి చేసి రైతులకు త్వరగా సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. సమీక్ష సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పెండింగ్ పనులు తదితర కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ చెలికాని వెంకట్ యాదవ్‌కు ఘన సన్మానం



సూర్యాపేట, అక్టోబర్ 4, తెలంగాణ పత్రిక , జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్ :

తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన చెలికాని వెంకట్ యాదవ్, తెలంగాణ హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సీనియర్ న్యాయవాది పల్లె నాగేశ్వరరావులను ఘనంగా సన్మానించారు. తెలంగాణ యువ న్యాయ పట్టభద్రులు, తెలంగాణ కేజీ టు పీజీ ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల యాజమాన్య సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని కొత్తపేటలో ఉన్న స్పెక్ట్రం బిజినెస్ మేనేజ్‌మెంట్ అండ్ కంప్యూటర్ సైన్స్ కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చెలికాని వెంకట్ యాదవ్, పల్లె నాగేశ్వరరావులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. కోదాడ ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈవో ఎస్.ఎస్.రావు, అధ్యాపకులు జీఎల్ఎన్ రెడ్డి, న్యాయవాది వంగవీటి గణేశ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేజీ టు పీజీ ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల జేఏసీ నాయకులు గింజల రమణారెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. నూతన బాధ్యతలు చేపట్టిన చెలికాని వెంకట్ యాదవ్, పల్లె నాగేశ్వరరావులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన అబ్బాస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక :

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అబ్బాస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డ రాూూఖ జ.ా.ా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు హాజరై, ఫంక్షన్ హాల్ నిర్వాహకులు ఎం.డి. మహమూద్ గారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభమైన ఫంక్షన్ హాల్ ప్రజలకు అందుబాటులోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎండి మహమూద్ గారితో పాటు,సర్పంచ్ కళ్యాణ్ నాయక్, మాజీ సర్పంచ్లు నరేందర్ గౌడ్,శ్రీరాములు,ఉప సర్పంచ్ లు రమేష్ యాదవ్,వార్డు సబ్యులు కాలే మహేష్,సీనియర్ నాయకులు ఎండి జాఫర్,భాస్కర్,విజయ్ కుమార్,సాయి,వెంకటేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులను రోడ్డున పడేయడం సరికాదు

**-దసరా పండుగ ముందు దుకాణాలు కూల్చివేయడం దారుణం -- రవి పటేల్..**
**-ఒక్కో చిరు వ్యాపారికి రూ.50 వేల తక్షణ సహాయం అందించాలి..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:
(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 4



జయ శంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణ కాలనీ--జంగేడు రోడ్డు విస్తరణలో భాగంగా మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారాలు నిర్వహించుకుంటున్న పూల బండ్లు, పండ్ల బండ్లు, మంగలి షాపులు, టీ దుకాణాలు, కిల్లీ కోట్లు, ఇతర చిన్న వ్యాపార సముదాయాలను కూల్చివేయడాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ తీవ్రంగా ఖండించారు. దసరా పండుగకు ముందు చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించి, వారి జీవనోపాధిని దెబ్బతీసి కుటుంబాలను రోడ్డున పడేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని రవి పటేల్ అన్నారు. తమ జీవనోపాధిని కాపాడాలని డిమాండ్ చేస్తూ చిరు వ్యాపారులు చేపట్టిన నిరవధిక సమ్మెకు రవి పటేల్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ అవసరమే అయినప్పటికీ, ఎన్నో సంవత్సరాలుగా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీసే విధంగా అధికారులు వ్యవహరించడం సరికాదన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు చిన్న వ్యాపారాలే జీవనాధారంగా ఉన్నాయని, అలాంటి వారిని ఒక్కసారిగా రోడ్డున పడేయడం మానవత్వం కాదని అన్నారు.

**చిరు వ్యాపారులకు తక్షణ పరిహారం ఇవ్వాలి**

కూల్చివేతల వల్ల నష్టపోయిన ప్రతి చిరు వ్యాపారికి రూ.50 వేల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం అందించాలని రవి పటేల్ డిమాండ్ చేశారు. అలాగే రోడ్డు విస్తరణకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను రూపొందించి, చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించి, తిరిగి అదే ప్రాంతంలో పక్కా షాపులు నిర్మించి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని, వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని అన్నారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని రవి పటేల్ డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులు భవిష్యత్తులో చేపట్టే ప్రతి న్యాయబద్ధమైన కార్యాచరణకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని రవి పటేల్ హామీ ఇచ్చారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే చిరు వ్యాపారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమ ంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంఘాల నాయకులు, చిరు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# చేర్కూర్ గ్యార్మి ఉత్సవాల్లో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక:



వెల్దండ మండలం:-చేర్కూర్ గ్రామంలో ఎండీ అలీ లుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్మి ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొని, ప్రజలంద రూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఏడ్మ సత్య ం గారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మండల దీ=ా పార్టీ అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి,చేర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్,మాజీ సర్పంచ్ రామ చంద్రయ్య,మాజీ ఎంపిటీసీలు భీమయ్య గౌడ్,జ్యోతి నిరంజన్,చందు నాయక్,మాజీ దీ=ా పార్టీ అధ్యక్షులు జోగాయ్య,మాజీ సర్పంచ్లు అంజి నాయక్,శంకర్ నాయక్,డీలర్ మైసయ్య,ఉపసర్పంచ్ కొండల్,మాజీ ఉప సర్పంచ్లు నరసింహ ముదిరాజ్,నర్సింహా,వార్డు సభ్యులు పురుగుల లాలయ్య, పురుగుల రమేష్, కేశమోని జంగయ్య,ఆనంద్,పోలె అశోక్, గొర్రె జంగయ్య, సత్యం, మీసాల రాజు, రామరాజు, అల్లే సందీప్, గాండ్ల జంగయ్య,గుదే వెంకటయ్య, జంగిలి యాదగిరి, మత పెద్దలుఎం స్కైలాబ్, ఎం బాబా, ఎం గౌస్, ఎం సఖిల్, రాజ సెల్ అధ్యక్షులు నాగయ్య, సతీష్, సుభాష్, కృష్ణ, గణేష్, శ్రీను, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గిరిజన కుటుంబాలకు అటవీ శాఖ సహకరించాలి





**-డివిఎంసి సభ్యులు భానోత్ నరేష్ నాయక్**
**భూక్యా రమేష్ నాయక్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని జగదాంబ తండాలో గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను డివిఎంసి సభ్యులు బానోత్ నరేష్ నాయక్ భుక్య రమేష్ నాయక్ లు కలిసి వారి సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగా లబ్ధిదారులతో వారు మాట్లాడి ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ అజ్మీరా రాజి భీక్య నాయక్ అజ్మీరా లావణ్య రమేష్(లేట్) వీరు సుమారు 18 సంవత్సరాల నుండి అక్కడే గుడిసె కట్టుకొని నివసిస్తున్నారు. ఇప్పుడు అక్కడ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకుందామంటే అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారు 2018లో వారి బిడ్డ వివాహం కూడా అక్కడే జరిగింది వారు ఇంటి పన్ను కూడా చెల్లిస్తున్నారు అనేక గిరిజన కుటుంబాలు అటవీ ప్రాంతాలకు సమీపంలో నివసిస్తున్న నేపథ్యంలో, ఇళ్ల నిర్మాణానికి అవసరమైన అనుమతులు, భూమి సంబంధిత సమస్యలు ఇతర అంశాలపై అటవీ శాఖ అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి గిరిజన కుటుంబాలకు సహకరించాలని డీవీఎంసీ (జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ) సభ్యుడు బానోత్ నరేష్ నాయక్ కోరారు ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేద కుటుంబానికి భద్రత ఆత్మగౌరవానికి ప్రతీక అని, అర్హులైన గిరిజన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణ సమయంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు అటవీ శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయతీ అధికారులు సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో చేరేలా తన వంతు కృషి చేస్తానని డీవీఎంసీ సభ్యులు బనోత్ నరేష్ నాయక్, భూక్యా రమేష్ నాయక్ తెలిపారు ఈకార్యక్రమంలో సర్పంచ్ రమేష్ నాయక్, గిరిజన నాయకులు భాస్కర్ నాయక్, ఇస్లావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డిలో 'తెలుగు ఫోరం' నూతన కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి, అక్టోబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలుగు భాషాభివృద్ధి, సాహిత్య పరిరక్షణ మరియు సాంస్కృతిక వికాసం కోసం కృషి చేస్తున్న 'తెలుగు ఫోరం' నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఫోరం ప్రతినిధులు వెల్లడించారు. జిల్లాలో తెలుగు భాషా సేవలను మరింత విస్తృతం చేసే ఉద్దేశంతో అనుభవజ్ఞులు, సాహిత్యాభిమానులతో ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**నూతన కార్యవర్గ వివరాలు:**

గౌరవ అధ్యక్షులుగా: అంబీర్ మనోహర్ రావు
అధ్యక్షులుగా: కడారి రవి కుమార్
ప్రధాన కార్యదర్శిగా: కొట్టంటి రాజు
కోశాధికారిగా: కుడిక్యాల రమేష్ అలాగే ఉపాధ్యక్షులుగా ఎ. భూమన్న, యం. సంగమేశ్వర్, యం. విద్యాసాగర్, జి. శ్రీధర్ రెడ్డి, జోషి శ్రీధర్; ముఖ్య ఉపాధ్యక్షులుగా ఎ. విజయశ్రీ, డా. బి. జ్యోతి, డి. నాగలత, యం. రాధిక ఎన్నికయ్యారు. అకాడమిక్ కార్యదర్శిగా జె. వెంకటేశ్వర్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎ. కిరణ్ బాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు పలువురిని ముఖ్య సలహాదారులుగా మరియు కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. ముఖ్య సలహాదారులు: ఎ. నరేందర్ రెడ్డి, కె. కృష్ణమోహన్, డి. కరుణాకర్ రావు, జె. శ్రీరాం, ఎ. రాజయ్య, జె. నర్సింహులు, ఎ. కృష్ణమోహన్, జి. రమేష్, ఎ. బాబు. కార్యవర్గ సభ్యులు: జె. శివశంకర్, టి. రూపసింగ్, డి. శ్రీనివాస్, ఎ. సూర్య, ఈ. నర్సిరెడ్డి, జె. సురేష్, కె. భానుచందర్, ఎ. రాజయ్య, శంకర్ రాథోడ్, బాలరాజ్ గౌడ్, జె. లక్ష్మణ్, ఎ. ప్రవీణ్, జె. నిరంజన్. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో తెలుగు భాషా వైభవాన్ని చాటేలా భవిష్యత్తులో పలు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు సాహిత్యా ప్రియులు అభినందనలు తెలిపారు.

# వెల్జాల్ గ్రామంలో ఘనంగా అబ్బాస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో అబ్బాస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి నాయకులు పార్టీ నాయకులు హాజరై, ఫంక్షన్ హాల్ యజమాని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వెల్జాల్ మరియు పరిసర ప్రాంత ప్రజల శుభకార్యాలకు, వేడుకలకు అనువుగా ఎంతో ఆధునిక వసతులతో ఈ ఫంక్షన్ హాల్ అందుబాటులోకి రావడం సంతోషకరమని



పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఫంక్షన్ హాల్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ, విజయవంతంగా సాగాలని కోరుతున్నాం ,,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు, ఏ భగవాన్ రెడ్డి,మాజీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, నాయకులు ఏ.అంజయ్య గౌడ్, అంబాజీ, ఏ.వెంకట్ రెడ్డి,బి. నరసింహ, అజీజ్, ఆరిఫ్, టి.కృష్ణయ్య గౌడ్, నరసింహారెడ్డి, పి వెంకటయ్య,జనార్ధన్ రెడ్డి, గణేష్, రవి కిరణ్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ ఉప సర్పంచ్ లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిద్రపోతున్న నిఘా నేత్రాలు!

-గ్రామ శాంతిభద్రతలు కాపాడాల్సిన సీసీ కెమెరాలకు ఆదరణ కరువు

-కెమెరాలు ఉన్నా పనిచేయని వైనం.. వరుస చోరీలతో ప్రజల్లో ఆందోళన

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 04

ఓదెల మండలంలోని గ్రామాల్లో శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు నిద్రపోతున్నాయా? అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. నేరాలను అరికట్టేందుకు కీలకంగా ఉపయోగపడాల్సిన సీసీ కెమెరాలు అనేక చోట్ల పనిచేయకపోవడం, మరికొన్ని కెమెరాలు నిర్వహణ లేక మూలకు చేరడం ఆందోళన కలిగిస్తోంది. పెద్ద కొమిర గ్రామంలో వివిధ కూడలిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకుండా అలంకారప్రాయంగానే ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి గ్రామాల్లో చోరీలు, అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నా నిఘా వ్యవస్థను పట్టించుకునే వారు కరువయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కెమెరాలు ఏర్పాటు చేసిన సమయంలో చూపిన శ్రద్ధ వాటి నిర్వహణపై



లేకపోవడంతో లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నేరం జరిగిన తర్వాతే నిఘా కెమెరాల విలువ గుర్తొస్తుందా? అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా అన్నది ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, మరమ్మతులకు గురైన వాటిని వెంటనే పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో ప్రధాన కూడళ్లు, రహదారులు, మార్కెట్లు, ప్రభుత్వ కార్యాలయాల పరిసర ప్రాంతాల్లో నిఘా వ్యవస్థను పటిష్టం చేసి, కెమెరాల ఫుటేజీని నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. నేరాలను నిరోధించాల్సిన నిఘా నేత్రాలే మూసుకుపోతే.. గ్రామాల భద్రతకు దిక్కెవరు? అని ప్రజలు నిలదీస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పనిచేయని సీసీ కెమెరాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టి, నిఘా వ్యవస్థను గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు కోరుతున్నారు. ఇటీవల పెద్ద కొమిర గ్రామంలో సీసీ కెమెరాకు సమీపంలో ఉన్న మంచినీటి బావి ట్రాన్స్ఫార్మర్ దొంగిలించి పోలీసులకు సవాల్ విసిరారు అదే తరుణంలో భీమవరం పల్లి గ్రామానికి చెందిన భీమరి రాంబాబు అనే రైతు ది పవర్ టిల్లర్ దొంగిలించారు అదే తరుణంలో కెనాల్ వెంట ఉన్న మూడు మోటార్లను దొంగిలించి పోలీసులకే సవాల్ విషయం వైనం తెలిసిందే ఇంత జరుగుతున్న గ్రామాలలో సీసీ కెమెరాలను పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా అధికారులు గ్రామ సర్పంచ్లు దీనిపై చర్యలు తీసుకొని సీసీ కెమెరాలు పనిచేసే విధంగా ప్రతిష్టంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి కాంటాక్ట్ కార్మికుల లాబాల బోనస్ 10% పెంచాలి

-కోల్ ట్రాన్స్పోర్ట్ వర్కర్లకి బోనస్ వర్తింపజేయాలని కోరుతూ మంత్రి పొంగులేటికి ఐ ఎఫ్ టి యు వినతి పత్రం.

-2025-2026 సింగరేణి వార్షిక లాభాల వాటాను ప్రకటించాలి.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 4

2025 26 సింగరేణి వార్షిక లాభాల వాటాను ప్రకటించి పర్మనెంట్ కార్మికుల లాగానే కాంట్రాక్ట్ కార్మికులకు కూడా 10% బోనస్ చెల్లించాలి,కోల్ ట్రాన్స్పోర్ట్ కార్మికులందరికీ వార్షిక లాభాల బోనస్ వర్తింపజేయాలి. సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్న లాభాల బోనస్ ను వర్తింపజేయాలని కోరుతూ తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ప్రధానంగా సింగరేణి లాభాల బోనస్ పర్మినెంట్ వర్కర్లకు 40% కాంట్రాక్టు కార్మికులకు 10% పెంచాలని గత సంవత్సర కాలంగా ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో



అనేక పోరాటాలు నిర్వహిస్తున్నాం.అయినా సింగరేణి యాజమాన్యం స్పందించకుండా కోల్ ట్రాన్స్పోర్ట్ లో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులకు కనీసం ఆదివారం వరకు కూడా లాభాల బోనస్ ను వర్తింపజేయడం లేదు,ఈ సమస్యల పరిష్కారం కోసం లాభాల బోనస్ వాటా ను పెంచాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం లక్ష్మీదేవి పల్లి మండలం కొచ్చిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మంత్రి స్పందించి మేము కూడా సింగరేణి యజమాన్యంతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎస్సిసిడబ్ల్యూ యు ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యన్ సంజీవ్, మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మోత్కూరి మల్లికార్జునరావు,కోల్ ట్రాన్స్పోర్ట్ జిల్లా కమిటీ నాయకులు ఎల్. మారుతి రావు,తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రద్దు రద్దు చేసే కుట్ర జరుగుతోంది

-దోమకొండ మండల టిఆర్ఎస్ కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్

కామారెడ్డి ,అక్టోబర్ 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):



గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్ ఆధ్వర్యంలో అమలు చేసిన పథకాలను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని కామారెడ్డి జిల్లా దోమకొండ మండల టిఆర్ఎస్ కార్యదర్శి దోమకొండ ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలను రద్దు చేసే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. రైతుల కోసం వ్యవసాయ పంటలకు ఉచిత కరెంటును అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గంటలైనా కరెంటు సరఫరా చేయలేకపోతుందని దీనితో రైతుల పంటలు ఎండిపోతు ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వ్యవసాయ పంటలకు రోజు 15 గంటలు విద్యుత్ పరపురాణం ఉచితంగా అందించాలని కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అన్నింటిని కొనసాగించి నిరుపేదలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## యువ మోర్చా జిల్లా ఇన్‌చార్జి శ్వేతా గౌడ్‌కు సన్మానం



దుద్యాల (అక్టోబర్ 04) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

వికారాబాద్ జిల్లా యువ మోర్చా ఇన్‌చార్జిగా నియమి తులైన శ్వేతా గౌడ్‌ను దుద్యాల మండల బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నారాయణ, మండల జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ శ్వేతా గౌడ్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపా రు. జిల్లా యువ మోర్చా ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన శ్వేతా గౌడ్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో మరింత భాగస్వామ్యం చేస్తూ యువ మోర్చాను బలోపేతం చేయాలని వారు ఆకాంక్షించారు. యువత సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

## ముగిసిన కరీంనగర్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల పోలింగ్

కరీంనగర్ అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలు ఈరోజు కరీంనగర్లో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది ఈరోజు మూడు గంటల వరకు మొత్తం 16,875 ఓటర్లకు గాను 3 1 0 1 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగినది అని ఎన్నికల అధికారి ఎస్ రామానుజాచార్య తెలిపారు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి అనంతరం ఫలితాలు ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు వెల్లడించారు

# కరాటే మాస్టర్ (చింతల జగదీష్) గారు గుండెపోటుతో మృతి

కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రామన్న

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

ఆమనగల్: మున్సిపాలిటీ పట్టణానికి చెందిన ప్రముఖ కరాటే మాస్టర్ (చింతల జగదీష్) ఈరోజు ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు, ఆర్యవైశ్య నాయకులు పాపిశెట్టి రామన్న గారు జగదీష్ మాస్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ధైర్యం చెప్పారు. జగదీష్ మాస్టర్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చింతల జగదీష్ మాస్టర్ ఎంతోమందికి కరాటే శిక్షణ అందించడంతో పాటు, ఆత్మరక్షణపై అవగాహన కల్పిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా యువతకు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణ వంటి అంశాల్లో శిక్షణ అందిస్తూ సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. జగదీష్ మాస్టర్ మృతి కరాటే రంగంతో పాటు, ఆయన సేవలను పొందిన అనేకమంది శిష్యులకు, స్థానిక ప్రజలకు తీరని లోటుగా మారిందని రామన్న గారు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని అ భగవంతున్ని. ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రమన్న మిత్రమండలి సభ్యులు. శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ దాస్ అన్న.



నూతనగంటి భాస్కర్. శ్రీను నాయక్ కుమారుడు చింతల విజయ్ కుమార్ పప్పీ అరవింద్ విఠాయిపల్లి రమేష్ గాదే సందీప్ నాగేంద్ర సింగ్ రవి రాథోడ్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# కరీంనగర్ జిల్లా పి ఆర్ టి యు కార్యవర్గం ఎన్నిక అధ్యక్షుడిగా ముసుకు తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీనారాయణ

కరీంనగర్ జిల్లా అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా నూతన కార్యవర్గాన్ని కరీంనగర్ లో శనివారం ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షుడిగా ముసుగు తిరుపతి రెడ్డి ప్రధాన కార్యదర్శిగా వేముల సత్యనారాయణలు ఎన్నిక కావడం జరిగింది ఈ ఎన్నికల్లో ఓర ఓరిగా పోటీ ఉండగా అధ్యక్ష స్థానానికి పోటీపడ్డ తిరుపతిరెడ్డి తన సమీప అభ్యర్థిపై 34 ఓట్ల ఆదిక్యం సాధించడం జరిగింది ఈ పదవులకు తమతో పాటు మరో 20 మందితో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తిరుపతిరెడ్డి లక్ష్మీనారాయణ తెలిపారు సంఘానికి పూర్వ వైభవాన్ని తీసుకువస్తానని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు సంఘం అసోసియేట్ అధ్యక్షులుగా ఈ ప్రభాకర్ రెడ్డి ,ఎం శ్రీనివాసరెడ్డి, మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా ఏ సునీత, పి ప్రతిభ రాణి, ఉపాధ్యక్షులుగా వి శ్రీనివాస్ రావు, వెంకట్ రామ్ రెడ్డి, ఏ శ్రీనివాస్, పి రాజేశ్వర్ రెడ్డి, కే శ్రీనివాస్.



మహిళా ఉపాధ్యక్షులుగా ఈ రమాదేవి, డి వనమాల, కార్యదర్శిలుగా శ్యామ్ రాజ్, కే చంద్రశేఖర్, కే శ్రీనివాస్ రెడ్డి, ఎం శ్రీనివాస్, టి శ్రీనివాస్. మహిళా కార్యదర్శిగా పద్మజ, వానిలు, ఎన్నికయ్యారని పేర్కొనడం జరిగింది

## సోలార్ ప్లాంట్ క్షేత్రస్థాయి సందర్శన



పాలకుర్తి అక్టోబర్04(తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లా పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామం నుండి జే ఎం ఐ సంస్థ సహకారంతో, గ్రామ పంచాయతీ సర్పంచ్, ఆధ్వర్యంలో పాలకవర్గం, గ్రామాభివృద్ధి కమిటీ, సోలార్ కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా రఘునాథపాలెం గ్రామానికి, సోలార్ విజిట్ క్షేత్రస్థాయి సందర్శన కార్యక్రమానికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ కృష్ణారావు మాట్లాడుతూ.. ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద రఘునాథపాలెం గ్రామాన్ని ఎంపిక చేసిన తెలిపారు. అందులో భాగంగా మొదటి విడతగా,1080 సోలార్ ప్లాంట్ లు మంజూరు కాగా, ఇప్పటి వరకు 550 సోలార్ ప్లాంట్లు, రెడ్ కో స్వచ్ఛంద సంస్థ ద్వారా నిర్మిస్తున్నట్లు, వారు తెలిపారు. ఒక్కో రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ కు ఒక లక్ష 75 వేల రూపాయలు ఖర్చువస్తున్నట్లు వారు వివరించారు.ఈ గ్రామంలో ఖాళీ స్థలలలో సోలార్ ప్లాంట్ లు ఏర్పాటు చేయడం లేదన్నారు.మొదటగా200 యూనిట్ల ఉచిత కరెంటు వాడుకునే లబ్ధిదారులను గుర్తించి ప్లాంట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇల్లంతకుంట మండల యువజన అధ్యక్షులుగా చల్లూరి వెంకటసాయి గౌడ్

ఇల్లంతకుంట అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక



తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ సూచనల మేరకు, జిల్లా అధ్యక్షులు అబ్బసాని సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు మండలాలకు నూతన బాధ్యులను ప్రకటించారు.ఇల్లంతకుంట మండల యువజన అధ్యక్షులుగా చల్లూరి వెంకటసాయి గౌడ్ నియమించడం పట్ల ఇల్లంతకుంట మండల గౌడ యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా చల్లూరి వెంకటసాయి గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్ , జిల్లా అధ్యక్షులు అబ్బసాని సందీప్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇల్లంతకుంట మండలంలోని ప్రతి గ్రామంలో గౌడ యువతను సంఘటితం చేస్తానని, గీత కార్మికుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.మండలంలో సంఘాన్ని మరింత బలోపేతం చేసి, గౌడ సమాజ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సదస్సు వాల్ పోస్టర్ ఆవిష్కరణ



పాలకుర్తి అక్టోబర్04 (తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో ఈనెల 6వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో జరిగే జరిగే మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ప్రతినిధుల జాతీయ సదస్సు వాల్ పోస్టర్లను రాష్ట్ర నాయకులు చెరుపల్లి యాదగిరి స్వామి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆరవ తేదీన జరిగే మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ప్రతినిధుల జాతీయ సమావేశం కు ప్రతి గ్రామం నుండి తరలి రావాలని కోరారు. సమావేశం కు వచ్చే విద్యార్థులంతా సమయం డ్రెస్ కోడ్ పాటిస్తూ ఉదయం 10 గంటల లోపే సమావేశ ప్రాంగణం కు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జలగం నరేష్ మాదిగ, దండు రామచంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎడవెల్లి సోమచందర్ మాదిగ, దండోరా కళామండలి జనగామ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ళ ఎల్లయ్య, అనపర్తి చిరంజీవి, యాటల సమ్మయ్య, అనపర్తి వెంకన్న, జన్ను రాజుపాల్గొన్నారు

# క్రీడలతో శారీరక, మానసిక వికాసం



రాయికల్ మండల అక్టోబర్ 04(తెలంగాణ పత్రిక ):

క్రీడలు విద్యార్థులు, యువతలో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పలువురు వక్తలు అన్నారు. రాయికల్‌లో నిర్వహించిన లోకల్ టోర్నీ సీజన్--6 క్రికెట్ పోటీల ఫైనల్ మ్యాచ్ ఆదివారం ఉత్కంఠభరితంగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో వక్తలు మాట్లాడారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, జట్టుగా పనిచేసే తత్వం అలవడుతుందని పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించడం ద్వారా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. స్థానికంగా ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నీల నిర్వహణ ఎంతో ఉపయోగకరమని అన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా స్నేహభావం, ఐక్యత పెంపొందుతాయని పేర్కొన్నారు.ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన టైగర్ 11 జట్టుకు ప్రథమ బహుమతిగా రూ.20 వేల నగదు అందజేశారు. ఈ నగదు బహుమతిని ప్రగతి హైస్కూల్ కరస్పాండెంట్ బాలె శేఖర్ అందించారు. రన్నరప్ గా నిలిచిన హరీష్ మాస్టర్ జట్టుకు రూ.10 వేల నగదు బహుమతిని 9వ వార్డు కౌన్సిలర్ బత్తిని మహేశ్వరి నాగరాజు అందజేశారు. టోర్నీలో విజేతలు, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ట్రోఫీలు,



మెమెంటోలను విస్డం హైస్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి స్పాన్సర్ చేసి అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సాదే భీమ్ రెడ్డి, బత్తిని భూమయ్య, బాలె నిఖిల్ కుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య క్షేత్ర స్థాయి విజ్ఞానమేళలో సిద్దిపేట విద్యార్థికి తృతీయ బహుమతి

పదిహేను ప్రయోగాల సంకలనంలో కార్తికేయ ప్రతిభ

నంగునూరు/ సిద్దిపేట, అక్టోబరు 4(తెలంగాణ పత్రిక):

దక్షిణ మధ్య క్షేత్ర స్థాయి విజ్ఞానమేళలో సిద్దిపేటకు చెందిన మోతుకు కార్తికేయ తృతీయ బహుమతి సాధించాడు. సిద్దిపేటలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఆరో తరగతి చదువుతున్న కార్తికేయ వరుస విజయాలతో ఈ స్థాయికి చేరుకోవడం విశేషం. కార్తికేయ తొలుత సిద్దిపేటలో నిర్వహించిన విభాగ్ స్థాయి విజ్ఞానమేళలో ప్రథమ బహుమతి సాధించాడు. అనంతరం ముధోల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి విజ్ఞానమేళలోనూ ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నాడు. దీంతో దక్షిణ మధ్య క్షేత్ర స్థాయి విజ్ఞానమేళకు అర్హత సాధించాడు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా నూతక్కిలో ఉన్న విజ్ఞాన్ విహార్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు దక్షిణ మధ్య క్షేత్ర స్థాయి విజ్ఞానమేళ



నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజ్ఞానమేళలో మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. విజ్ఞాన ప్రదర్శనలు, ప్రశ్నావళి పోటీ, పదిహేను ప్రయోగాల సంకలనం విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. పదిహేను ప్రయోగాల సంకలనం విభాగంలో కార్తికేయ పాల్గొన్నాడు. వివిధ ప్రయోగాలను శాస్త్రీయ పద్ధతిలో వివరించి తన ప్రతిభను చాటుకున్నాడు. అతని ప్రదర్శనను పరిశీలించిన న్యాయనిర్ణేతలు తృతీయ బహుమతికి ఎంపిక చేశారు. దక్షిణ మధ్య క్షేత్ర స్థాయి వరకు వెళ్లి సిద్దిపేట విద్యార్థి బహుమతి సాధించడం పట్ల శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రధానాచార్యులు మోతుకు నరేష్ కుమార్, ఆచార్యుల బృందం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం, సృజనాత్మకత, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు పాఠశాల నిరంతరం ప్రోత్సహిస్తోందని ప్రధానాచార్యులు తెలిపారు. కార్తికేయ సాధించిన విజయం పాఠశాలకు, సిద్దిపేట విద్యా రంగానికి గర్వకారణమని పేర్కొన్నారు. కార్తికేయను పాఠశాల యాజమాన్యం, ఆచార్యులు, తల్లిదండ్రులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# అన్నార్తులు లేని దేశం కావాలి

-లెక్చరర్ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,అక్టోబర్ 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అసంఖ్యాక ప్రాణికోటికి ఆహారం 'అన్నం.' జఠరాగ్ని మండిపోతున్నప్పుడు ఆకలి వేస్తుంది. ఆకలిని చల్లార్చడానికి అన్నం కావాలి. భోజనపదా ర్థాలన్నీ అన్నాలే. అన్నాన్ని తింటేనే ఆకలి చల్లారుతుంది. ఆత్మారాముడుసంతోషిస్తాడు. అందుకే ఆకలి వేసినప్పుడు వంద పనులున్నా సరే, వాటిని పక్కన పెట్టి ముందు భోజనం చేయాలని 'శతం విహాయ భోక్తవ్యమ్' అనే ప్రాచీనసూక్తి చెబుతోంది. అన్నంలో నుంచి సకల ప్రాణులూ పుట్టాయని, అన్నం తినడం వల్లనే బతికి బట్టకడుతున్నాయని, చివరికి అన్నంలో నేలయమవుతున్నాయనిఉపనిషత్తులుఘోషిస్తున్నాయి. అన్నాన్ని నిందించ కూడదని, తూలనాడకూ డదని వేదం చెబుతోంది. అన్నాన్ని పుష్కలం చేసేందుకు కృషి చేయాలని, అలా చేయడాన్ని నియమంగా పెట్టుకోవాలని చెప్పింది. అన్నాన్ని వ్యర్థంగా పారవేయరాదని, అన్నార్తుల ఆకలి తీర్చడానికి అన్నాన్ని రక్షించాలని సూచించిం ది.అన్నాన్ని సృష్టించడానికి యజ్ఞం చేయాలని, యజ్ఞం వల్ల వర్షా లు కురుస్తాయని, వర్షజలా లతో పంటలు పండుతాయని, పంటల వల్ల అన్నం లభిస్తుం దని, అన్నం నుంచే సకల ప్రా ణులూ ఉద్భవిస్తాయనీ భగ వద్గీత పలికింది. దేవతలకు అమృతమే ఆహారం. అందుకే వారికి 'అమృతాంధసులు' అని పేరు. వారు మాన




వుల్లా గా అన్నం తినరు. కనుక వా రికి అన్నంతో పని లేదు. కానీ మానవులు అన్నగత ప్రాణు లు. అంటే అన్నం లేనిదే బత కలేరు. అందుకే మానవులకు అన్నంతో నిత్య సంబంధం ఉం టుంది. పూర్వ కాలంలో తీర్థ క్షేత్రాలను సందర్శించేయాత్రికుల కోసం అన్నసత్రాలుండేవి. రాజులు, ధనవంతులూ ఈ అన్నసత్రాలను కట్టించిఉచితం గా అన్నం పెట్టేవారు. అన్ని దా నాలలో అన్నదానం గొప్పదని పెద్దల మాట. నేడూ అలాంటి అన్నదాన సత్రాలు పుణ్య క్షేత్రా లలో ఉన్నాయి. అన్నార్తుని ఆకలి తీర్చడం కంటే మించిన ధర్మం ఏదీ లేదని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. అన్నాన్ని బ్రహ్మదేవుడు సృష్టించిన పూజ్యపదార్థంగా భావించడం వల్లనే భోజనం చేసే సమ యం లో అన్నదేవతలను స్తుతించే అన్నసూక్తాలు వేదంలో కనబ డతాయి. నేటికీ భోజన సమ యంలో అన్నాన్ని స్వీకరించే సమయంలో భోజన పదార్థా లకు ఒక్కసారి నమస్కరించి భుజించేవాళ్లెందరో ఉన్నారు. అన్నపూర్ణాదేవిని స్తుతిస్తూ భో జనం చేసేవాళ్లు కనిపిస్తారు. ఇదొక పవిత్ర సంస్కృతి. భోజ న పదార్థాలు పవిత్రంగా, స్వ చ్ఛంగా ఉండాలని ఆయుర్వే దం చెబుతోంది. కర్షకులు ఎం తో కష్టపడి పండించిన పంటల వల్ల లభించే భోజనం ఎంతో విలువైంది. 'ఈ ప్రపంచంలోని భోజ్య సంపద అంతాపరమేశ్వ రుడుప్రసాదించిన అమూల్యవరం. దాన్ని కడుపునిండేంత వరకే భుజించాలి. మిగిలిన దానినిఇతరులఆకలితీర్చడాని కి వదిలివేయాలి' అనిఈశావా స్యోపనిషత్తు ప్రబోధించింది. 'నా దేశంలో ఒక్కపూట అయినా భోజనానికినోచుకోని అన్నా ర్తులుండగా, నేను రెండు పూ టలు భోజనం చేయడం నేరం అవుతుంది కనుక నేను ఒక పూట భోజనం మానేసి,అన్నా ర్తుల కడుపు నింపుతాను' అనే మహనీయులు ప్రభవించిన పుణ్యభూమి ఇది! వారి స్ఫూ ర్తిని తోటి మానవులు పుణికి పుచ్చుకోవాలి. అన్నార్తుల కడుపు నింపాలి. ఇదే కదా మానవత్వం! అన్నమో రామ చంద్ర!' అనే దుస్థితిని దూరం చేయడానికి ప్రతి మనిషీపూనుకోవాలి. ఈ ప్రపంచంలోని సంపద కేవలంకొందరి సొత్తుకాదు. అందరూసమిష్టి గాఅనుభవించ వలసిందనే ఇంగితజ్ఞానం అందరిలో ఉదయించాలి. అన్నార్తులులేనిభూమండలాన్ని సృష్టించాలి. అప్పుడే మనిషిజన్మసార్థకమవుతుంది.

## ట్రస్మా మండల అధ్యక్షుడికి ఘన సన్మానం

రాయికల్ మండల అక్టోబర్ 04(తెలంగాణ పత్రిక ):

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాయికల్ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డిని రాయికల్ ప్రెస్ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ జేఏసీ అధ్యక్షుడు చింతకుంట సాయికుమార్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి, విద్యాభివృద్ధికి ట్రస్మా ప్రతినిధులు కృషి చేయాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ ఇచ్చేలా చూడాలని, నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాజు రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షుడు సింగని శ్యాంసుందర్, సహ కార్యదర్శి తిరుమల శంకర్, కార్యవర్గ సభ్యులు తీగుళ్ల గోపి, ఓరుగంటి భీమరాజు,కళ్లెం శ్రీనివాస్,ప్రెస్ జేఏసీ సభ్యులు అనుపురం లింబాద్రి, వాసం లింబాద్రి, ఎనుగంటి రాజు, వట్టిమల్ల గంగాధర్, మహమ్మద్ షాకీర్, గట్టుపెల్లి



నరేష్,మొగిలిపాక మహేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# (డబ్ల్యూ పిఎస్‌డ జి ఏ) ఆధ్వర్యంలో చెస్ డిపార్ట్మెంటల్ పోటీలు ప్రారంభం

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 4**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా లో డబల్యూపిఎస్ – జిఏ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూ పిఎస్‌డ జిఏ) ఆధ్వర్యంలో (ఆదివారం)న చెస్ డెపార్ట్మెంటల్ పోటీలు సిఈఆర్ క్లబ్, రుద్రంపూర్, కొత్తగూడెం నందు ప్రారంభించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డివైపిఎం జి.హరీష్ (హానరరీ సెక్రటరీ), ఎఐటియూసి ప్రతినిధి ఎం.మధుకృష్ణ , ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ప్రారంభించినారు. డివైపిఎం జి.హరీష్ మాట్లాడుతూ, చెస్ గేమ్ అన్ని గేమ్స్ ల శారీరక శ్రమతో కూడింది కా దని ఇది మైండ్ గేమ్ అని దీనికి ఎదుటివారి ఆలోచనను, వారి గేమ్ ప్లాన్ ను ముందు గానే అంచనా వేస్తూ దానికి తగినట్లుగా పై ఎత్తు గేమ్ ప్లాన్ వేస్తూ ఆడిన వారే ఈ గేమ్ లో





విజేత గా నిలుస్తారని అన్నారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి రీజనల్ లెవెల్, కంపెనీ లెవెల్, కోల్ ఇండియాలో పాల్గొన్ని అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కొత్తగూడెం ఏరియా ప్రతిభ చూపాలని క్రీడలో పాల్గొనుటకు వచ్చిన క్రీడాకారులకు ఈ సందర్భంగా తెలియజేశారు. యూనియన్ ప్రతినిధులు చెస్ గేమ్ ఆడుటకు వచ్చిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో డివైపిఎం జి.హరీష్ తో పాటు ఎఐటియూసి ప్రతినిధి ఎం. మధు కృష్ణ , ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం డి.రజాక్, స్పోర్ట్స్ జనరల్ కాప్టెన్ రాజ శేఖర్ చెస్ గేమ్ లో పాల్గొన్న క్రీడాకారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# అధిపత్యవర్గ పార్టిల్లో కిలుబోమ్మలుగా ఉండకండి

**-మనల్ని మనతోనే చెయించిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం బహుజన నాయకులు సాతురి అనిల్**

**తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 04:**

పెద్దపల్లి జిల్లాలో శనివారం జరిగిన బీ అర్ ఎస్ బిసి మిటింగ్ లో జరిగిన సంఘటన మన కంటిని మన వెలుతోనే పోడిచెల చెయించిన అధిపత్య వర్గ నాయకులు, బిసి సోదరులారా బానిస భావజాలన్ని వదిలి వాళ్ళు అగ్రకుల అధిపత్య నాయకులు అడించే కిలు బోమ్మల అటలోనుండి మెలుకోని అధిపత్యవర్గ పార్టిలను విడి వాటికి చరమగితం పాడండి అని పిలుపునిచ్చిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు సాతూరి అనిల్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఈ పార్టిలన్ని కుడా నాటి నుండి నేటి వరకు కుడా బిసిలను మోసం చెస్తునే వస్తున్నాయి,బిసి బహుజన వర్గలపై కపట ప్రేమను వలకబోస్తు, ఇలాంటి కుట్రలు పన్నుతునే ఉన్నాయి , పెద్దపల్లి లో బిసి నాయకులకు ఎమ్మెల్యే టికెట్స్ కుడా ఇవ్వడం లేదు ఈ అధిపత్యపార్టిలు, అయిన కుడా



మనం ఈ పార్టిలకు ఎందుకు పనిచెయడమో ఒకసారి జ్ఞానంతో సోయితో అలోచన చెయండి, ఆడుకోవ్వడం మానండి అత్మగౌరవంతో ఉన్న మన బహుజన పార్టిలో పనిచెయండి, ఓట్లు మావి సిట్లు మీవా ఇకపై చెల్లదు ఇకపై చెల్లదు అని మాన్యశ్రీ కాన్షిరాం గారు అనాడే చెప్పినాడు, ఇకనైనా మెల్కోనండి,ఈ అధిపత్య వర్గ పార్టిలు ఇప్పటివరకి బిసిని ముఖ్యమంత్రి చెయలేదు, బిసిలకు జనాభా ప్రకారంగా అసెంబ్లి పార్లమెంట్ లో టికేట్స్ కుడా ఇవ్వడం లేదు, అయిన మీకు ఏందుకు సోయి వస్తాలేదు, ఈ అధిపత్య వర్గపార్టిల కుట్రలు జ్ఞానంతో సోయితో అలోచన చెసి తక్షణమే అగ్రకుల అధిపత్యవర్గ పార్టిలను విడండి, ఓ బిసి నాయకులారా మనపై మనం దాడి చెసుకోవడం ముర్ఖత్వం అమయకత్వం, తక్షణ మే అగ్రకుల అధిపత్య పార్టి నాయకులు అడించే కిలు బోమ్మలటలో నుండి బయటకు రండి మనం అందరం ఒక్కటే సోదరభావంతో మెలగాలి, ఓ బిసి మెలులో 2028 ఏన్నికల్లో బిసి బిడ్డని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఇప్పటికైనా ఆధిపత్య నాయకుల మనస్తత్వాన్ని అర్థం చేసుకోవాలని పార్టీలు వేరైనా అణగారిన వర్గాలంతా ఒకటేనని పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాలకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంతకుమార్ ఆర్థిక సాయం

**బొంరాస్ పేట్ (అక్టోబర్ 4) తెలంగాణ పత్రిక:**

బొంరాస్ పేట్ మండలానికి చెందిన ఇద్దరు బీజేపీ కార్యకర్తలు ఇటీవల ఎదుర్కొన్న ఇబ్బందులకు స్పందించిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంతకుమార్ ఆదివారం బాధితులకు ఆర్థిక సాయం అందించారు. బొంరాస్పేట్ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇద్దరు బాధితులకు కలిపి రూ.1 లక్ష నగదు అందజేశారు. మండలంలోని రేగడి మైలారం గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త కావలి శంకర్ (తండ్రి వెంకటయ్య) ప్రైవేట్ ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం విద్యుత్ స్తంభంపై ఎక్కి విద్యుత్ పనులు చేస్తుండగా 33 కేవీ విద్యుత్ లైన్ కారణంగా ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో స్తంభం పైనుంచి కిందపడటంతో పాటు విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. వెన్నుముకకు తీవ్ర గాయాలైనట్లు పార్టీ నాయకులు



తెలిపారు. విషయం తెలుసుకున్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంతకుమార్ స్పందించి శంకర్‌కు రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా వాడిచర్ల గ్రామంలోని ఊరేంటి తండాకు చెందిన రవి నాయక్ (తండ్రి హరిచంద్ర నాయక్)కు కూడా రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. రవి నాయక్ కుటుంబం సుమారు 50 సంవత్సరాలుగా అదే ప్రాంతంలో జీవనం సాగిస్తోందని, సొంతంగా ఇల్లు నిర్మించుకోవాలనే ఉద్దేశంతో 18 కాలములతో ఇల్లు నిర్మించుకున్నారని తెలిపారు. అయితే ఆ ఇల్లు అటవీ భూమిలో ఉందంటూ ఇటీవల అటవీశాఖ అధికారులు తొలగించారని పేర్కొన్నారు. ఈ విషయం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంతకుమార్ దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించి రవి నాయక్‌కు రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బొంరాస్పేట్ మండల బీజేపీ నాయకులు మాట్లాడుతూ బాధితుల పరిస్థితిని తెలుసుకుని వారికి అండగా నిలిచిన బండారి శాంతకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు కే. మదన్, నాగురావు, బాబయ్య నాయుడు, ఉప్పరి మండల అధ్యక్షులు జగదీశ్వర్ సాగర్, జనార్ధన్, సతీష్, మహేష్, వెంకటయ్య, రవి, హనుమంతు, రమేష్, న మహేష్, నవీన్, శ్రీనివాస్, దశరథ్, రఘు నాయక్, కుసు నాయక్, చింటూ నాయక్, బొజ్జ నాయక్, భీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చెంచల శ్రీనివాస్ దశదిన కర్మకు హాజరైన కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట, అక్టోబర్ 4, జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళానాయక్ :**

సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కీ.శే. చెంచల శ్రీనివాస్ దశదిన కర్మ కార్యక్రమం ఆదివారం సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఏసీ కన్వెన్షన్ ఎస్వీ డిగ్రీ కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరై చెంచల శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్



నాయకులు చెంచల శ్రీనివాస్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడుతూ, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బైరు శైలేందర్, ఎల్గూరి ఇందిరా వీరయ్యగౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శనగాని రాంబాబు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు లింగా నాయక్, జాటోత్ లక్ష్మి మకత్‌లాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి మల్లేష్, ఎస్.ఎస్. సాజిద్ ఖాన్, రాపర్తి నాగరాజు, ఖాసీ, దాచేపల్లి భరత్, కత్తి వెంకన్న, బాలు, ఆదిమల్ల కృష్ణ, షేక్ రహీం, కోడి కిరణ్, నర్సింగ్ కిరణ్, పిల్లల నాగరాజు, అనంతుల నవీన్, రావుల రమేష్, బూర సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.

# నేడు ఇండియా కూటమి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**పాలకుర్తి అక్టోబర్04 (తెలంగాణ పత్రిక):**

పాలకుర్తి మండల కేంద్రంలో సేవ్ డెమోక్రసీ వీక్ ఓటు బచావో డిష్ బచావో కార్యక్రమాల్లో భాగంగా టీపీసీసీ పిలుపు మేరకు, పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు పోగు శ్రీనివాస్, సిపిఎం అధ్యక్షుడు మాచర్ల సారయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులతో సంయుక్త సమావేశం




నిర్వహించారు. ఈ సమావేశంలో పోగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు పాల్గొని, ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 5వ తేదీన పాలకుర్తి కేంద్రంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ర్యాలీని విజయవంతం చేసేందుకు ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా క్రీడా పోటీలు

**-సహారా యూత్ విజయం**



**పాపన్నపేట, అక్టోబర్ 04:(తెలంగాణ పత్రిక)**

పాపన్నపేట మండల కేంద్రం లోని జడ్పీ క్రీడా మైదానంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారం ముగిసాయి. ఈ పోటీల్లో పాపన్నపేటకు చెందిన ఏడు జట్లు పాల్గొనగా సహారా యూత్ విజేతగా నిలిచి మొదటి బహుమతి గెలుపొందింది. రెండవ బహుమతి హనుమాన్ యూత్ కైవసం చేసుకుంది. రెండు రోజులపాటు జరిగిన యువజన క్రికెట్ పోటీలు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. ఇందులో విజేతలుగా నిలిచిన వారికి దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా దుర్గామాత నిమజ్జనం రోజున శ్రీ సాయి ట్రేడర్స్ తరఫున దాత్కారి సురేష్ బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు వెల్లడించారు.

# శంషాబాద్ గొల్లపల్లిలో ఓబీసీ సింహ గర్జన సభ



**కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక**

ఓ బి సి బహిరంగ సభలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి గారితో తలకొండపల్లి వివిధ గ్రామాల సర్పంచులు మండల నాయకులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్స్ ఫోరం ఎన్నిక



**పాలకుర్తి,అక్టోబర్04 (తెలంగాణ పత్రిక ):**

తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు, జనగామ జిల్లా ఫోరం ఇన్‌చార్జి గుండేటి రాంచందర్ సమక్షంలో పాలకుర్తి మండల ఫోరం ఇన్‌చార్జిగా పసులాది ప్రశాంత్ ,కో-ఇన్‌చార్జిగా కోలా లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా పలువురు వార్డు మెంబర్లు, ఫోరం నాయకులు, ప్రజాప్రతినిధులు నూతన ఇన్‌చార్జిలకు శుభాకాంక్షలు తెలిపారు.

# అనేగౌని శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన పెద్దగోల్కొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 04 తెలంగాణ పత్రిక:**

శంషాబాద్ మండల పరిధిలో పెద్దగోల్కొండ గ్రామం నుండి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు బీసీ బహిరంగ సభకు నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో 200 మంది జనాభా తో గొల్లపల్లిలో జరిగిన ఓబీసీ మహా గర్జనకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ న్యాయమైన వాటా,హక్కులు కల్పించాలనే డిమాండ్‌తో శంషాబాద్‌లోని గొల్లపల్లి రోడ్డులో నిర్వహించనున్న ఓబీసీల భారీ బహిరంగ సభ నిర్వహించారు,బీసీల ఐక్యత,సామాజిక న్యాయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా,హక్కులు కల్పించాలనే డిమాండ్‌ను బలంగా వినిపించేందుకు నిర్వహిస్తున్నట్లు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఈ భారీ బహిరంగ సభ తో సామాజిక న్యాయం సాధనలో భాగంగా బీసీల హక్కుల కోసం జరిగే కార్యక్రమాలకు అందరూ మద్దతుగా నిలవాలని శ్రీకాంత్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో కే.దేవేందర్,రాజశేఖర్ రెడ్డి,బిక్షపతి తదితరులు తరలి వెళ్లారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# జగిత్యాల అల్లిపూర్ ఇటిక్యాల ప్యాక్స్ చైర్మన్లు నియామకం



**జగిత్యాల అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల పాక్స్ చైర్మన్‌గా కొలుగూరి దామోదర్ రావు, అల్లిపూర్ పాక్స్ చైర్మన్‌గా తంగెళ్ల రమేష్, ఇటిక్యాల పాక్స్ చైర్మన్‌గా మత్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్ నూతనంగా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా తమ నియామకానికి కృషి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నూతనంగా నియమితులైన పాక్స్ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం మరింత మెరుగైన సేవలు అందిస్తూ రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆకాంక్షించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆయా మండలాల నాయకులు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రముఖ సంఘ సేవకులు ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రామన్న అండ

-ముగ్గురు మృతుల కుటుంబాలకు పరామర్శ..

-రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం



**కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక**

వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన దుబ్బ వెంకటయ్య కుటుంబాన్ని రామన్న పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించడంతో పాటు మృతుడి భార్య దుబ్బ పద్మకు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన దుబ్బల బాలయ్య కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు తన వంతు సహాయం అందించడం బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. రామన్న అందించిన సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాల్లో శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ , దార్ల చిత్తరంజన్ దాస్ రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీనునాయక్ భాస్కర్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ దుబ్బల రాజీవ్, ఒగ్గు వెంకటయ్య, అరవింద్, విఠాయిపల్లి రమేష్, గాదే సందీప్, నాగేంద్రసింగ్, రవి రాథోడ్, వార్డు సభ్యులు పప్పు భరత్, అనుమల సాయికుమార్ యాదవ్, రామన్న మిత్రమండలి సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6న శాతవాహన యూనివర్సిటీలో బీఫార్మసీ స్పాట్ అడ్మిషన్లు




**కరీంనగర్ అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో ఇలాంటి క్యాంపస్ లోని ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ మొదటి సంవత్సరం మిగిలిన సీట్లతో ఈ నెల 6వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీశైలం తెలిపారు ఎక్కడ ప్రవేశం పొందని అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసి ఎంసెట్ ర్యాంకు కార్డుతో ఉదయం 11 గంటల్లోగా ఉజ్వల పార్కు సమీపంలోని కళాశాలలో హాజరుకావాలని ఈ ప్రవేశాలకు ఫీజు రియంబర్స్మెంట్ వర్తించదన్నారు

# ఒక్క సిరా చుక్క వేల మెదళ్లకు చలనం ఉద్యమ గళం కేసీఆర్ ప్రెస్ మీట్ కోసం నిరీక్షిస్తున్న తెలుగు నేల..!



**తెలంగాణ పత్రిక విశ్లేషణ ఆత్మకమైన స్పెషల్ స్టోరీ:**

తెలుగు రాష్ట్రాల రాజకీయ యవనికపై తనదైన చెరగని ముద్ర వేసి, తెలంగాణ స్వరాష్ట్ర సాధనతో పాటు అసమాన పరిపాలనా దక్షతను ప్రపంచానికి చాటిచెప్పిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రసంగం వినేందుకు కోట్ల మంది ప్రజలు అత్యంత ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. రాజకీయ వర్గాల్లోనే కాకుండా సామాన్య ప్రజానీకంలోనూ ఆయన మైక్ ముందుకు వస్తే ఎలాంటి విశ్లేషణ చేస్తారో, ఏ అంశాలపై మాట్లాడతారో అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

**తెలంగాణ ఉద్యమంలో మాటలతో ఏరిపారేసిన పౌరుషం -- బాణాలైన అక్షరాలు**

తెలంగాణ ఉద్యమ చరిత్రను తిరగేస్తే కేసీఆర్ గొంతుక ఒక నిప్పు కణికలా ప్రకాశిస్తుంది. నాటి సమైక్య పాలకుల కుట్రలను, అబద్ధాలను తన వాక్చాతుర్యంతో, బలీయమైన ఆధారాలతో ఏరిపారేసిన తీరు అపూర్వం. ప్రత్యర్థులు విసిరిన విమర్శల బాణాలను తన పదునైన వ్యాఖ్యలతో తిప్పికొడుతూ, నిరసనజ్వాలలను ఊరూరా రగల్చడంలో ఆయన మాటలే కీలక పాత్ర పోషించాయి. ఆయన గళం విప్పితే సీమాంధ్ర పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేవి, అదే సమయంలో ఉద్యమకారుల్లో నవనాడులూ ఉప్పొంగే ఆవేశం నిండేది. మాటలతో విప్లవాన్ని సృష్టించి, లక్షలాది మందిని ఒకే తాటిపైకి తెచ్చిన ఏకైక రాజకీయ సమరయోధుడు కేసీఆర్.

**పదేళ్ల బాలుడి నుంచి వంద ఏళ్ల వృద్ధురాలి దాకా మాటల్లో కడుపు నింపే కమ్మదనం**

కేసీఆర్ ప్రసంగం ఉందంటే అది కేవలం వార్త కాదు, ఒక భావోద్వేగ పండుగ. పదేళ్ల పసిపాప నుంచి నూట పదేళ్ల ముసలమ్మ వరకు ప్రతీ ఒక్కరూ ఆయన మాటల కోసం తహతహలాడటం ప్రపంచంలోనే అత్యంత అరుదైన దృశ్యం. ఆయన మాటల్లో ఒక అమృతం ఉంటుంది, ఇంటి పెద్ద దిక్కులా కడుపు నింపే ఆప్యాయత, తీపి కమ్మదనం నిండి ఉంటాయి. తెలంగాణ నేల యాసలోని వైవిధ్యాన్ని, సామెతల సౌందర్యాన్ని, పల్లె పదాల సోయగాన్ని మేళవించి ఆయన మాట్లాడుతుంటే ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో మనిషి మాట్లాడుతున్నట్లే అనుభూతి చెందుతారు. ఆ బంధం మాటలకు అతీతమైనది, గొంతులోంచి వచ్చే ప్రతీ పదం ప్రజల హృదయాలను నేరుగా తాకుతుంది.

**తొమ్మిదేళ్ల స్వర్ణయుగం భారతదేశ చరిత్రలోనే అపూర్వ పథకాల ప్రవాహం**

తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ అందించిన తొమ్మిదేళ్ల పాలన భారత పరిపాలనా చరిత్రలోనే ఒక స్వర్ణాక్షర ఘట్టం. నాటి సమైక్య పాలనలో ఎండమావిలా మారిన తెలంగాణను, స్వల్ప వ్యవధిలోనే సస్యశ్యామలం చేసిన ఘనత ఆయన విజన్‌కే దక్కుతుంది. నాడు దేశంలో ఏ ఒక్క రాష్ట్రం కూడా ఊహించని, అమలు చేయలేని విప్లవాత్మక సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆయన శ్రీకారం చుట్టారు.

రైతు సంక్షేమానికి పీఠముడి వేస్తూ 'రైతు బంధు' ద్వారా పంట పెట్టుబడి సాయాన్ని అందించి, రైతు గుండెలకు



ధైర్యాన్నిచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్. సాగునీటి రంగంలో విప్లవం తీసుకొచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ, ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరందించిన మిషన్ భగీరథ పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయి. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు 'కళ్యాణలక్ష్మి', 'షాదీ ముబారక్', గర్భవతులకు 'కేసీఆర్ కిట్', దళితుల ఆర్థిక వికాసానికి 'దళిత బంధు', ఉచిత విద్యుత్ సరఫరా, ఆసరా పెన్షన్లు, గురుకుల విద్యాల యాల ఏర్పాటు... ఇలా ప్రతి ఇంట్లో ఒక కేసీఆర్ పథకం లబ్ధిదారుడు ఉన్నాడంటే అతిశయోక్తి కాదు. స్వల్ప కాలంలోనే తెలంగాణను తలసరి ఆదాయం, విద్యుత్ ఉత్పత్తి, సంక్షేమంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపారు.

**సంక్షేమానికి మారుపేరు ఇంటింటికీ చేరువైన కేసీఆర్ మార్కు పాలన**

కేసీఆర్ రూపకల్పన చేసిన పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా సమాజంలో అత్యంత దిగువన ఉన్న ప్రతి పౌరుడికి ఆర్థిక ధీమాను అందించాయి. వృద్ధులు, వితంతువులు, చేనేత, కల్లు గీత కార్మికులు, దివ్యాంగులకు నెలకు ఆసరా పెన్షన్లు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపిన మానవీయ కోణం ఆయన పాలనలో స్పష్టంగా కనిపిస్తుంది. రాష్ట్రంలోని నలుమూలలా మౌలిక వసతుల కల్పన, హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి సమాచార సాంకేతిక రంగానికి చిరునామాగా మార్చడం, నూతన సచివాలయ నిర్మాణం, జిల్లాల పునర్వ్యవస్థీకరణ ద్వారా పాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు ఆయన పరిపాలనా కుశలతకు పరాకాష్ట. ఈ తరహా సమగ్ర ప్రణాళికతో స్వల్ప వ్యవధిలోనే ఒక నూతన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నిలబెట్టిన చరిత్ర భారతదేశంలో మరొకటి లేదు.

**అసమాన మేధో సంపత్తి -- ప్రసంగ శైలికి ప్రపంచవ్యాప్త ముగ్ధత**

ఒక సంక్లిష్టమైన సమస్య ఎదురైనప్పుడు దాని పూర్వాపరాలను, రాజ్యాంగ పరిజ్ఞానాన్ని, నీటిపారుదల ప్రాజెక్టుల గణాంకాలను అరచేతిలో వైకుంఠంలా క్లియర్-కట్‌గా వివరించగల మేధస్సు కేసీఆర్ సొంతం. తెలంగాణ యాసలోని కమ్మదనాన్ని, సామెతల చమత్కారాన్ని, పదునైన రాజకీయ విమర్శలను మేళవించి ఆయన మాట్లాడే శైలికి సమ్మోహితులు కానివారు ఉండరు. అందుకే ఆయన చేసే ప్రతి పత్రికా సమావేశం ఒక విజ్ఞాన గనిగా, రాజకీయ అధ్యయన పాఠ్యాంశంగా మారుతుంది.

**దేశవ్యాప్తంగా వ్యాపించిన ఆత్రుత కోట్ల హృదయాల నిరీక్షణ**

తెలంగాణ ప్రాంతంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశంలోని వివిధ పొరుగు రాష్ట్రాల ప్రజలు, విశ్లేషకులు కేసీఆర్ ప్రసంగం ఉందంటే పనులన్నీ పక్కనబెట్టి మరీ వీక్షిస్తుంటారు. పాత్రికేయులు అడిగే ఎంతటి గూడుపుఠాణీ ప్రశ్నలకైనా చిరునవ్వుతో, సమయస్ఫూర్తితో, ఆధారాలతో ఇచ్చే సమాధానాలు చూసి ప్రత్యర్థులు సైతం ఆశ్చర్యపోవాల్సిందే. "కేసీఆర్ మాటలే మెడిసిన్.. తెలంగాణకు తనొక ఎమోషన్" అని అభిమానులు ఆత్మీయంగా చెప్పుకోవడంలో ఆయన పట్ల ఉన్న గాఢమైన నమ్మకం ప్రతిబింబిస్తోంది. ఆ పదునైన గొంతుకను, ఆ మేధోధారను మళ్లీ మైక్ ముందుకు వచ్చి వినిపించాలని కోట్ల హృదయాలు తహతహలాడుతున్నాయి!

## వేములవాడలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదినోత్సవ వేడుకలు - పారిశుధ్య కార్మికులకు సన్మానం

-మున్సిపల్ కార్మికుల సేవలు అనిర్వచనీయం

-బీజేపీ నేత సంటి మహేష్

**వేములవాడ, అక్టోబర్, 04, తెలంగాణ పత్రిక.**

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన పక్షోత్సవాల్లో (సెప్టెంబర్ 17 -అక్టోబర్ 17) భాగంగా వేములవాడ పట్టణంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి సంటి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ...ప్రధాని మోదీ నాయకత్వం ప్రపంచానికే దిశానిర్దేశం చేస్తోందని, 140 కోట్ల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మహోన్నత నేత అని కొనియాడారు. కుంభమేళా సమయంలో పారిశుధ్య కార్మికుల పాదాలను మోదీ స్వయంగా కడిగి గౌరవం ఇచ్చారని గుర్తుచేశారు. స్వచ్ఛ భారత్ లో కార్మికుల పాత్ర కీలకమని, వారి ఆత్మాభిమానాన్ని కాపాడటమే ఈ సన్మాన



లక్ష్యమని అన్నారు. అనంతరం కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, కుమ్మరి శంకర్, సంటి అంజిబాబు, చిక్కుడు మల్లేశం, సగ్గు రాహుల్, కట్కం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# బీసీ"ఏ"అమలుకై పోరుకు సిద్ధం

**-విద్యావంతుల తీర్మానం పై హర్షం**

**-జిల్లా.అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ముదిరాజ్**

కామారెడ్డి, అక్టోబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ జీవో ఎంఎస్ నంబరు 15 అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం పై ఒత్తిడి పెంచే ఉద్యమాన్ని మరింత,ఉద్భృతంగా,నిర్వహించాలని కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ డ విద్యావంతులు, ఉద్యోగులు మరియు రిటైడ్ ఉద్యోగులు కలిసి కట్టుగా ఏకగ్రీవ తీర్మానాన్నిఆమోదించారని జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన పాల్గొని ముదిరాజ్ జాతి, సుదీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్య గా ఉన్న "బీసీ ఏ" అమలు జీవో ఎంఎస్ నంబర్15అమలు లోకి తెచ్చి తరతరాలుగా ముదిరాజ్ జాతికి ఉన్న సమస్యను ప్రభుత్వమే పరిష్కరించాలని తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ,ఉద్యోగుల సంఘం రాష్ట్ర. ఉపాధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, ఇచ్చిన హామీని రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జీవో ఎంఎస్ నంబర్ 15 ను అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ జనాభాలో మెజార్టీ ఓట్లు ఉన్న ముదిరాజ్ జాతి యువత ఎన్నో రకాల ప్రభుత్వ ఉద్యోగాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డబ్లు ఎస్ పేరుతో అగ్రవర్ణాలకు 10%రిజర్వేషన్స్ కల్పించిన ప్రభుత్వం ముదిరాజ్ జాతి సమస్యను పరిష్కారం చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ముదిరాజ్,యువత, నిరుద్యోగులు, మహిళలు,స్థిరాస్తులు అమ్ముకొని అప్పులపాలై చదివిన - చదువు కు సరైన గుర్తింపు లేదని ప్రాణాలు, కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ హత్యలుగానే సమాజం గుర్తిస్తుం దని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగ బద్ధ మైన రిజర్వేషన్లు కల్పించడం ప్రభుత్వం బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తుందని తగిన మూల్యం చెల్లించుకోవడం ఖాయమని డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ హెచ్చరించారు. అనంతరం జిల్లా ఉద్యోగుల సంఘం కన్వీనర్,బాలకిషన్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు డాక్టర్ లింబాద్రి ముదిరాజ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా ముదిరాజ్ జాతికి ప్రభుత్వం సరైన సామాజిక,న్యాయం చేయాలని విమర్శించారు. ముదిరాజ్ జాతి డిమాండ్ చేస్తూన్న ప్రభుత్వం పట్టించు కోవడం లేదని, విమర్శించారు. ఇక



నుండి ముదిరాజ్ ధర్మ యుద్ధ పోరాటాన్ని యువత,మహిళలు, నిరుద్యోగులు, మరియు ఉద్యోగు లతో కలిసి మరింత ఉదృతం చేస్తున్నట్లు వారు హెచ్చరించారు. సామాజికంగా అత్యంత వెనకబడిన జాతిగా ప్రభుత్వం నిర్వహించిన సర్వే ప్రకారం బహిర్గతం అయిందని, ఇకనైనా ప్రభుత్వం ముదిరాజ్ జాతి కి ఇచ్చిన హామీ అమలు చేసి న్యాయం జరిగేలా చర్యలు,తీసుకోవాలని ఆయన కోరారు. లేనిచో ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో 10 నవంబర్ నెలలో మీరు ముందుండి బహిరంగ సభలో ప్రకటించిన మేనిఫెస్టో'అమలు చేయని తీరు పై భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర.ఉపాధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ హెచ్చరించారు. ఎవరెంతో వారికంతజిస్కా ఇస్నా ఉస్కకే జిమ్మేదర్ అనే రాహుల్ గాంధీ, అనే నినాదంతో ఏకీభవిస్తూ మేమెంతో మకాంత వాటా సాధించడం కోసం అన్ని త్యాగాలకు సిద్ధమై రాజకీయ, ఆర్థిక,విద్య,ఉపాధి అవకాశాల కోసం తెగించి పోరాటం చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. జిల్లాలలో ఉన్న ముదిరాజ్ ఉద్యోగులను,రిటైడ్ ఉద్యోగులు విద్యావంతులను ఏకం చేస్తూ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.లక్షల మంది నిరుద్యోగ యువత కోసం తెగించి పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి.ముదిరాజ్,లింగంముదిరాజ్ హనుమడ్లు ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, పూర్ణ చందర్ ముదిరాజ్, బాలయ్యముదిరాజ్,రామచందర్ ముదిరాజ్, సాయి బాబా ముదిరాజ్, నాగరాజు బివిపేట నర్సింలు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు ఎనర్జీ డ్రింక్స్ అందజేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**-రాజన్న ఫార్మసీ ఆధ్వర్యంలో క్రీడాకారులకు పంపిణీ**

**-విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో మూడో రోజుకు చేరిన పోటీలు**

వేములవాడ, అక్టోబర్, 04, తెలంగాణ పత్రిక.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త కబడ్డీ పోటీలు మూడవ రోజు వేములవాడలో అత్యంత ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. ఈ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారుల శారీరక ఉత్సాహం, శక్తిని పెంపొందించేందుకు వేములవాడ రాజన్న ఫార్మసీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎనర్జిటిక్ డ్రింక్ ఏర్పాటు



చేశారు. ఈ ఎనర్జీ డ్రింక్‌ను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్రీడాకారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటగాళ్లకు అవసరమైన శక్తిని అందించేందుకు ముందుకు వచ్చిన రాజన్న ఫార్మసీ యాజమాన్యం సేవలను అభినందించారు. క్రీడాకారులు మైదానంలో ఎంతో ఉత్సాహంతో, గెలుపే ఏకైక లక్ష్యంగా పోటీ పడుతున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి,ఫ్యాక్స్ చైర్మన్ వకుళభరణం శ్రీనివాస్, గౌరవ కౌన్సిలర్లు,రూరల్ సీఐ శ్రీనివాస్,ఎస్సై ప్రశాంత్,కో అప్షన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన కార్పొరేటర్ శ్రావణి కృషి

**-మంత్రి నుండి స్పష్టమైన హామీ.**

**-త్వరలో సుజాతనగర్ నాలుగు డివిజన్లు కు కొత్తగూడెంలో ఇండ్లు.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 4

సుజాతనగర్ కార్పొరేషన్‌లో విలీనమైన సుజాతనగర్ మండలంలోని నాలుగు డివిజన్లలో అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి హామీ ఇచ్చారని 21 వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి తెలిపారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులో విలీన డివిజన్లకు చెందిన అర్హులకు కూడా అవకాశం కల్పించాలని కోరుతూ ఆదివారం శ్రావణి మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలు కొత్తగూడెం కార్పొరేషన్‌లో



విలీనమై నాలుగు డివిజన్లుగా ఏర్పడినప్పటికీ, ఇటీవల కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఈ ప్రాంతానికి చెందిన అర్హులకు అవకాశం దక్కలేదని ఆమె మంత్రికి వివరించారు. దీంతో ఈ ప్రాంతంలోని పేద కుటుంబాల్లో ఆందోళన నెలకొందని తెలిపారు. గతంలో సుజాతనగర్ మండలంలో ప్రభుత్వ భూమి అందుబాటులో లేకపోవడంతో సుజాతనగర్‌లో 10, గరిబ్‌పేటలో 20 డబుల్ బెడ్రూం ఇళ్లు మాత్రమే నిర్మించారని పేర్కొన్నారు. ఫలితంగా అనేక మంది పేద కుటుంబాలకు ఇప్పటికీ సొంత ఇళ్లు లేవని తెలిపారు. కార్పొరేషన్‌లో విలీనమైన నాలుగు డివిజన్ల ప్రజలకు ఇతర డివిజన్లతో సమానంగా డబుల్ బెడ్రూం ఇళ్లతో పాటు ఇతర గృహ నిర్మాణ పథకాల్లోనూ అవకాశం కల్పించాలని శ్రావణి కోరారు. అర్హులైన పేదలను తదుపరి లబ్ధిదారుల ఎంపిక, డ్రాలో చేర్చేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన రెవెన్యూ మంత్రి అర్హులైన అందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు అందేలా చూస్తామని హామీ ఇచ్చారని, విలీన డివిజన్ల ప్రజలకు కూడా సమాన అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు పేర్కొన్నారు. నిత్యం ప్రజాసమస్యలపై పోరాడుతున్న శ్రావణి సాయి కుమార్ ను మంత్రి అభినందించారు.

# అంబేద్కర్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో తొర్రూరు సీఐ గణేశ్ ఆధ్వర్యంలో ఆదివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు కాలనీలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, పరిసర పరిస్థితులను పరిశీలించారు. సరైన నంబర్ ప్లేట్లు లేని 9 వాహనాలను గుర్తించి తదుపరి చర్యల కోసం నమోదు చేశారు. అనుమానిత గంజాయి వినియోగదారులను డ్రగ్ టెస్టింగ్ కిట్లతో పరీక్షించగా ముగ్గురికి పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు పోలీసులు తెలిపారు. వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై పోలీసులు స్థానికులకు అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థా లకు దూరంగా ఉండాలని, అనుమా నాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.





## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత.



పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 04.

పోతంగల్ మండలంలోని సుంకిని మంజీర నది నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పోలీసులు ఆదివారం తెల్లవారుజామున దాడి చేసి 11 ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఇసుక లోడుతో ఉన్న మూడు ట్రాక్టర్లను సుంకిని ఎక్స్ రోడ్ వద్ద పట్టుకున్నామని ఎస్సై తెలిపారు మిగతా ఎనిమిది ట్రాక్టర్లను సుంకిని మంజీర నదిలో లోడు చేస్తుండగా వాటిని పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలించినచో ఇసుక ట్రాక్టర్ యజమానులపై డ్రైవర్ల పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కారు ఢీకొని టిప్పర్ లారీ డ్రైవర్ మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 04 తెలంగాణ పత్రిక.

టిప్పర్ లారీ డ్రైవర్ ను కారు ఢీకొనడంతో తీవ్ర గాయల పాలై అమిత్ కుమార్ రామ్ అనే డ్రైవర్ మృతి చెందిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం నాడు చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గౌని జానకి రెడ్డి వద్ద టిప్పర్ లారీ డ్రైవర్ గా జార్ఖండ్ కు చెందిన అమిత్ కుమార్ రామ్ విధులను నిర్వహిస్తుండగా శనివారం నాడు నర్కుడ సమీపంలో హనుమాన్ టెంపుల్ ఎదురుగా ఉన్న ప్రాంతానికి నడుచుకుంటూ వెళుతుండగా శంషాబాద్ నుండి శాభాద్ వైపు వెళ్తున్న మారుతి స్విఫ్ట్ కారు అమిత్ కుమార్ రాముని ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలై మృతి చెందాడు. నిర్లక్ష్యంగా కారు నడిపిన వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలని లారీ డ్రైవర్ ఓనర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## ఆదివాసీలకు అండగా ఉంటాం జోజిరెడ్డి




కరీంనగర్ అక్టోబర్ 4 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జ్యోతి రెడ్డి తెలిపారు ఆదివారం కరీంనగర్లో ఆదివాసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఆదివాసీలకు భూమి హక్కుల తో పాటు విద్య వైద్యం ఉపాధి సాగునీరు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు పోడు భూముల రక్షణకు ఆదివాసీల తరఫున పోరాడుతామని పేర్కొన్నారు

## క్రీడాకారులను ప్రోత్సహించాలి

**--సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్**

ఖమ్మం/ తెలంగాణ పత్రిక, బ్యూరో :



ఖమ్మం జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా క్యారమ్స్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఏకాగ్రత క్రమశిక్షణ పట్టుదల సమయస్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ నిరంతరం సాధనతో ముందుకు సాగాలని సూచించారు. ఇలాంటి టోర్నమెంట్లు క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు స్నేహభావాన్ని పెంపొందించే ందుకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా క్రీడారంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ కార్యదర్శి మోతుకూరి నాగేశ్వరరావు సంయుక్త కార్యదర్శి గంగిశెట్టి వెంకటేశం అసోసియేషన్ సభ్యులు పాలకుర్తి నాగేశ్వరరావు హుస్సేన్ అల్లే సాయి రాజి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్-నినోతో విద్యుత్ సంక్షోభం - పరిష్కారంగా సూర్యఘర్ పథకం

1. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ చరిత్రలోనే అత్యధికంగా 19,892 మెగావాట్లకు చేరింది.
2. గత ఏడాది 10,529 మెగావాట్లు ఉన్న డిమాండ్ ఇప్పుడు 88.9 శాతం పెరిగింది.
3. దీనికి కారణం ఎల్-నినో ప్రభావం, బొగ్గు కొరత, రిజర్వాయర్లలో నీటి కొరత.
4. దేశంలోని 190 థర్మల్ కేంద్రాల్లో 86 కేంద్రాల్లో బొగ్గు నిల్వలు కేవలం 34 శాతానికి పడిపోయాయి.
5. తెలంగాణ థర్మల్ ప్లాంట్లకు 20 లక్షల టన్నుల బొగ్గు కావాల్సి ఉండగా కేవలం 5.5 లక్షల టన్నులు మాత్రమే ఉంది.
6. యూనిట్ కి రూ.10 చెల్లించినా కరెంటు దొరకని పరిస్థితి నెలకొంది.
7. రాష్ట్రంలో 30 లక్షల వ్యవసాయ బోరుబావులు, సిరిసిల్లలోని పవర్ లూమ్స్ ఒకేసారి పనిచేయడంతో లోడ్ భారీగా పెరిగింది.
8. ఇలాంటి సమయంలో ప్రజలకు ఉన్న ఏకైక మార్గం సోలార్ విద్యుత్ అని పత్రికలే చెబుతున్నాయి.
9. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన అందుబాటులో ఉంది.
10. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటిపై సోలార్ పెట్టుకుని నెలకు 360 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందవచ్చు.
11. ప్రభుత్వ సబ్సిడీ కింద 1 కిలోవాట్ కి రూ.30,000, 2 కిలోవాట్ కి రూ.60,000, 3 కిలోవాట్ కి రూ.78,000 వరకు లాభం.
12. మిగిలిన కరెంటును డిస్కమ్ కి అమ్ముకుని నెలకు రూ.3 వేల నుండి రూ.5 వేల వరకు అదనపు ఆదాయం పొందవచ్చు - లినేత కార్మికులకు, రైతులకు ఎంతో లాభం.
13. గృహ విద్యుత్ కనెక్షన్ ఉండి, సొంత ఇల్లు ఉన్న ప్రతి ఒక్కరూ అర్హులు.
14. దరఖాస్తు ప్రక్రియ మొత్తం ఆన్ లైన్ లో www.pmsuryaghar.gov.in లో చాలా సులభం.
15. వివరాల కోసం టిజిరెడ్కో హెల్ప్ డెస్క్ 080 467 33622, 33633 నంబర్లను సంప్రదించవచ్చు.
16. 1 కిలోవాట్ సోలార్ కి నెలకు రూ.436 మాత్రమే ఈఎంఐ సౌకర్యం, బ్యాంకు లోన్ సౌకర్యం ఉంది.
17. యువ సేవా అవార్డు గ్రహీత మహమ్మద్ అహ్మద్లి మాట్లాడుతూ ఈ సంక్షోభ సమయంలో సిరిసిల్ల జిల్లా ప్రజలందరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.
18. ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సేవా-సేతు ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.
19. కరెంటు బిల్లు జీరో చేసుకుని, స్వయం సమృద్ధి సాధించడానికి ఇది మంచి అవకాశం, ముఖ్యంగా పవర్ లూమ్ కార్మికులకు.
20. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాజన్న సిరిసిల్లను సోలార్ సిరిసిల్లగా మార్చాలని కోరారు.

యువ సేవా అవార్డు గ్రహీత మహమ్మద్ అహ్మద్, రాజన్న సిరిసిల్ల జిల్లా

## జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్‌షిప్

**-విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసిన ప్రజాప్రతినిధులు**



**మిర్యాలగూడ, తెలంగాణ పత్రిక, ప్రతినిధి :**
మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్‌లో నల్గొండ డిస్ట్రిక్ట్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బిసి భవన్ లో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్‌షిప్ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తనయులు, యువ నాయకులు బత్తుల ఈశ్వర్ గణేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు సోమగాని చంద్రకళ, గొట్టిముక్కల ఝాన్సీ లక్ష్మణ్ కార్యక్రమంలో పాల్గొని యోగాసన పోటీలను వీక్షించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ప్రజాప్రతినిధులు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. యోగాసనం శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రతను పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరమని, చిన్నారులు, యువత యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని వారు సూచించారు. జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నల్గొండ డిస్ట్రిక్ట్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో యోగాసన అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులను అరికట్టాలి !

**-సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులకు వినతి.**

**పాలకుర్తి అక్టోబర్ 04(తెలంగాణ పత్రిక):**
పాలకుర్తి మండలంలోని 36 గ్రామం పంచాయతీల పరిధిలో నిరంతరంగా 24ఐ7 అక్రమ మద్యం దుకాణాల ద్వారా మద్యం విక్రయిస్తూ పేదల అణగారిన వర్గాల జేబులు గుల్ల చేస్తూ వారు అనారోగ్యం పాలై వారి పిల్లలు భార్యలు అనాథలుగా మారుతున్నరని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పాలకుర్తి మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కలిసి ఆదివారం ఎక్సైజ్ సీఐ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కళింగ రాజు మాట్లాడుతూ పాలకుర్తి మండల కేంద్రంతో పాటు 36 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 150 నుండి 200 వరకు మద్యం దుకాణాలు అక్రమంగా నిర్వహిస్తూ అధిక ధరలకు విక్రయిస్తూ అడిగిన వారిని బెదిరిస్తున్న



సంఘటనలుగా ఉన్న సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్టు పట్టినట్లు వ్యవహరించడంలో అంతరిమేమిటని ఆయన అధికారులను ప్రశ్నించారు. డబ్బులు వసూలు చేస్తూ అవసరమైతే వినియోగదారుల పైన దాడులకు బెదిరింపులకు కూడా పాల్పడుతున్న సంఘటనలు ఎక్సైజ్ అధికారులకు కనిపిస్తలేవని ఆయన అన్నారు. ఈ మద్యం దుకాణాల నిర్వహణ వల్ల అనేకమంది పేదలు అణగారిన వర్గాలకు చెందిన యువత మద్యానికి బానిసై ఇండ్లలో భార్యాబిడ్డలను వేధింపులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్న సందర్భాలు, ఆగవులాటలు పోలీస్ స్టేషన్ వరకు వచ్చి పచ్చని సంసారంలో చిచ్చు లేపుతున్న మద్యం దుకాణాలను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు పోలీసులు మద్యం సిండికేట్ వ్యాపారులు ఇచ్చే మామూళ్లకు ఆశపడి అణగారిన వర్గాల కుటుంబాలలో శిక్ష రేపటికి కారణమవుతున్నారని కళింగరాజు అన్నారు. వెంటనే మండల కేంద్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న 25 షాపులపై దాడులు నిర్వహించి బెల్ట్ షాపులను మూయించవలసిందిగా కళింగ రాజు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు గాయాల బాబు. గ్యార రాజు పెద్ది రాహుల్. తూర్పాటి సారయ్య కొన్ని బద్రి తదితరులు పాల్గొన్నారు.

# దసరా, బతుకమ్మ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**-ప్రజలు, ఉత్సవ కమిటీలు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి**
**-ఎస్పీ నరసింహ ఐపీఎస్**

**సూర్యాపేట, అక్టోబర్ 4, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్ :**
దసరా, బతుకమ్మ, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ సూచించారు. పండుగల సందర్భంగా ప్రజలు, యువత, ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరిస్తూ భద్రతా నిబంధనలు పాటించాలని కోరారు. ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని, ఎలాంటి గొడవలు, ఘర్షణలకు తావివ్వకూడదని ఎస్పీ సూచించారు. అధిక శబ్దంతో కూడిన డీజేలకు అనుమతి లేదని, తక్కువ శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్ మాత్రమే వినియోగించాలని తెలిపారు. లక్కీ డ్రాలు, అనుమతి లేని ఇతర కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. రోడ్లపై ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలిగించేలా కార్యక్రమాలు చేపట్టకూడదని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



**దుర్గామాత మండపాల వద్ద భద్రతా చర్యలు**
దుర్గామాత మండపాలు ఏర్పాటు చేసుకునే ముందు సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు. రోడ్లపై రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా మండపాలు ఏర్పాటు చేయకూడదన్నారు. విగ్రహాల తరలింపు, నిమజ్జనం సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మండపాల వద్ద నాణ్యమైన విద్యుత్ పరికరాలు, సురక్షిత వైరింగ్ మాత్రమే ఉపయోగించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కమిటీ సభ్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.

**బతుకమ్మ ఉత్సవాల్లో ప్రత్యేక జాగ్రత్తలు**
బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మహిళలను గౌరవిస్తూ వారికి తగిన సౌకర్యాలు, భద్రత కల్పించాలని ఎస్పీ కోరారు. సంప్రదాయ పూలతోనే బతుకమ్మలను తయారు చేయాలని, రంగులు, రసాయనాలు పూసిన పూలను నీటిలో వేయకుండా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు. బతుకమ్మ నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలు, భద్రతా చర్యలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.

**నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి**
వర్షాభావ పరిస్థితులు, నీటి వనరులపై ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని పండుగల సందర్భంగా నీరు, విద్యుత్‌ను వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని ఎస్పీ సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. "పండుగ మనందరిది – – ఆనందం, ఐక్యత, భద్రత మన బాధ్యత" అనే స్ఫూర్తితో దసరా, బతుకమ్మ, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ప్రజలు, యువత, ఉత్సవ కమిటీలు జిల్లా పోలీసులకు సహకరించాలని ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ కోరారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు: రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి

**నల్లగొండ, అక్టోబర్ 4, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళానాయక్ :**
నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన పేరును పార్టీ అధిష్ఠానం అధికారికంగా ప్రకటించిందని రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు. తన అభ్యర్థిత్వంపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తాను టికెట్ అడగలేదని, ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు సిద్ధంగా లేనని, ఎన్నికల నుంచి తప్పుకున్నానని, యూటర్న్ తీసుకున్నానని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. తాను ఎప్పుడూ ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి తప్పుకుంటానని చెప్పలేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయడం తన స్పష్టమైన నిర్ణయమని పేర్కొన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తానన్నారు. పట్టభద్రులు, యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు,



విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీ, ప్రభుత్వం, సంబంధిత వేదికల దృష్టికి తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తన దీర్ఘకాలిక రాజకీయ లక్ష్యాలపై గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలతో ముడిపెట్టి వక్రీకరించడం సరికాదన్నారు. ప్రస్తుతం తన ముందున్న బాధ్యత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి పట్టభద్రుల సమస్యలకు బలమైన ప్రాతినిధ్యం వహించడమేనని స్పష్టం చేశారు. అదేవిధంగా రెండు ఎమ్మెల్సీ స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికే కేటాయించడంతో బీసీ వర్గాల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని, అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మార్చబోతోందని జరుగుతున్న ప్రచారానికి ఎలాంటి ఆధారం లేదన్నారు. సామాజిక వర్గాల మధ్య విభేదాలు సృష్టించేలా ఊహాగానాలను ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. "కాంగ్రెస్ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. నేను ఎన్నికల బరిలో ఉన్నాను. పట్టభద్రుల ఆశీస్సులతో ముందుకు సాగుతాను. ప్రచారంలో ఎలాంటి మాటలు వచ్చినా నా వైఖరి స్పష్టంగా ఉంది. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తాను.. పట్టభద్రుల సమస్యల కోసం పోరాడుతాను.. ప్రజల తీర్పును గౌరవిస్తాను" అని రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి పేర్కొన్నారు.

# పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

**-కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులకు సూచించిన డిసిసి బాలకృష్ణ**

**మిర్యాలగూడ, తెలంగాణ పత్రిక,ప్రతినిధి :**
నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మిర్యాలగూడ పట్టణంలోని పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను విజయవంతం చేయడమే లక్ష్యంగా ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులతో సమావేశం నిర్వహించారు. డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పట్టణంలోని ప్రతి వార్డులో అర్హత కలిగిన పట్టభద్రులను గుర్తించి ఓటు నమోదు ప్రక్రియ సక్రమంగా జరిగేలా కృషి చేయాలన్నారు. ప్రతి కౌన్సిలర్, వార్డు ఇంచార్జి తమ పరిధిలోని పట్టభద్రులను గుర్తించి, ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదయ్యేలా సమన్వయంతో పనిచేయాలని బాలకృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

